RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

₹ : 5

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

www.facebook.com / christavanaadu
www.christavanaadu.weebly.com

**CHRISTAVANAADU**
TELUGU FORTNIGHTLY
REGD. NEWS PAPER

POST BOX NO. : 2, OLD DAIRY FARM POST,
ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040.
A .P, INDIA. Call : 9346960601, 9490866640.
christavanaadu@gmail.com & christavanaadu1@yahoo.co.in

సంపుటి : 10 సంచిక : 8
ఎడిటర్ : వై.కనకరాజు
2015 డిసెంబర్ 1-15
పేజీలు : 8

PUBLISHED FROM
**VISAKHAPATNAM**

రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్ల వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★


స్వచ్ఛమైన వాక్యం వినాలని ఉందా.. అయితే ప్రతిరోజు శుభవార్త టి.వి. లో



**వాక్యాన్వేషణ**
కార్యక్రమాన్ని చూడండి!

నిరీక్షణ టి.వి. లో
ప్రతిరోజు మధ్యాహ్నం1:30 ని॥ లకు

వివరములకు :
**ప్రొఫెసర్ పి.శామ్ కుమార్**
డైరెక్టర్ : ఎ.పి.బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటి
గాజువాక, విశాఖపట్నం, ఎ.పి.
ఫోన్ : 9 666 444 222




ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను ★
ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు
మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును. ★

ఇశ్రాయేలు విమోచకుడును 'పరిశుద్ధ దేవుడు'నగు యెహోవా. ★

'దేవుడు' అన్న పదమే నేడనేక చోట్ల వివాదాస్పదంగా కన్పడుతోంది. కులానికో దేవుడు. మతానికో దేవుడు. సమ్మతిస్తే మంచి సాక్ష్యంలేనోళ్లను సహితం దేవుళ్లుగా నిరూపించుటకు వెనుకాడని వారెందరో కన్పడుతుంటారు. ఇంకా తరచి తరచి పరీక్షిస్తే వీధికో దేవుడు, దేవత అంటూ మరెందరో కన్పడతారు. దేవుళ్ల పేరున చరిత్రలో జరిగిన మారణహోమాలు మనకు తెలియనివి కావు. ఇప్పటికీ అవి అనేక చోట్ల జరుగుతున్నాయని వింటుంటాం. మీడియాలో చూస్తుంటాం. ఇప్పుడు మనమాలోతుల్లోకి వెళ్లొద్దుగాని 'దేవుడు' అంటే ఎవరు? ఎలా ఉంటారు? అన్న దానికి బైబిల్ ఎంత బాగా చెప్పిందో ఓసారి చూడాలి, ఆలోచంచాలి. బైబిలిచ్చే సాక్ష్యమేంటో కొంతలో కొంతైనా తెలుసుకోవాలి.

2



అన్ని రంగాల్లో 'పరిచయం' ఉండాలి. నీదైన రంగంలో 'ప్రతిభ' ఉండాలి. పరిచయానికి ప్రతిభకి ఎంతో తేడా ఉంది.
**- గరికపాటి నరసింహా రావు,**
హైద్రాబాద్



సత్ క్రైస్తవునికి పేదరికముండదు. ఏమున్నా, లేకున్నా ప్రపంచంలో పరమానందంగా బ్రతికేవారు క్రైస్తవులే!
**- అపో. రంజిత్ ఓఫీర్**
హైద్రాబాద్



పాపానికి పెరుగుదల ఎంతగొప్పగా ఉంటుందో పునాదులు అంత బలహీనంగా ఉంటాయి
**- కళ్యాణ్‌రామ్**
కత్తి సినిమాలో

ప్రార్థించండి! పాల్గొనండి!! దైవ దీవెనలు పొందండి!!!



**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)**
1-9-52/ఇ/3, రాంనగర్, హైదరాబాద్ - 500 020.

**యు.పి.ఎఫ్.**
ఆదివారపు సాయంకాల ఆరాధన
**ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్**
జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్,
హైదరాబాద్‌లో జరుగును.



జాయ్ చెరియన్
యు.పి.ఎఫ్.ఫౌండర్ & ప్రెసిడెంట్

సమయము :
సా॥ 5గం॥ల నుండి
8.30 ని॥ల వరకు

అందరికి ఆహ్వానము

వివరములకు :
040-27624030

అన్ని వాహనములకు పార్కింగ్ సౌకర్యము కలదు. బస్ & రైలు (ఎమ్.ఎమ్.టి.ఎస్) సౌకర్యము కలదు.
బస్ నెం. 86,86కె, 86జె కోఠి మరియు సికింద్రాబాద్ నుండి కలవు.


ఆంధ్రప్రదేశ్ **NORTH EAST WEST SOUTH** తెలంగాణ

## కృతజ్ఞతలు!

'క్రైస్తవనాడు' 10వ, సంవత్సరంలో ప్రవేశించిన సంధర్భంలో అనేకులు తమ ఆశీర్వాదాలతో శుభాకాంక్షలను అందజేసి ప్రోత్సహించారు.. ప్రోత్సహిస్తూనే ఉన్నారు. తెలుగు రాష్ట్రాల్లో 'క్రైస్తవనాడు'పై ఇట్టి విధమైన ప్రేమను కనబర్చిన వారందరికీ ఈ మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.
– ఎడిటర్స్ ఫ్యామిలీ
ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు.

**లోకోక్తి :** తెలియని విషయాలను అడగడం అవమానకరం అనుకోవడం అజ్ఞానమే.
- ఎమర్సన్

## 5 రూపాయలకే భోజనం!



తెలంగాణలో కేవలం 5రూ॥లకే భోజనం లభిస్తుంది. దానికి ఆదరణా అంతే గొప్పగా ఉంది. జనాలు బారులుతీరి తింటున్నారు. భోజనం కోసం వేచి ఉంటున్న క్యూ తరగట్లేదు. ప్రజల మన్ననలను పొందిందనేందుకు అదో నిదర్శనం. 5 రూ॥లని తీసికట్టుగా చూడాల్సిన పనిలేదు. రైసు, సాంబారు, పప్పు, పచ్చళ్లతో క్వాలిటీ మెయింటైన్ చేస్తున్నారు. అందుకే దానికి అంతటి ఆదరణ.




ఇటువంటి వెన్నో ప్రజోపయోగ పథకాలతో మరింత ముందుకెళ్లాలని తెలంగాణ ముఖ్యమంత్రి కెసీయార్ ను కొనియాడుతూ కోరుతున్నారు.




స్పెషల్ ప్యాకేజి
రూ॥ 499/– లకే
5 కాటన్ చీరలు
(లేదా)
4 సింథటిక్ చీరలు
(లేదా)
6 కాటా చీరలు
(లేదా)
4 షోలాపూర్ దుప్పట్లు
(లేదా)
4 చైనా రగ్గులు
(లేదా)
4 లాంగ్ టాప్స్
(లేదా)
5 లెగ్గింగ్స్
(లేదా)
2 ఫ్యాంట్స్, షర్ట్స్



**బొమ్మన బ్రదర్స్** జగదాంబ సెంటర్, విశాఖట్నం.

**క్రిస్టమస్.. డిస్కౌంట్.. వేడుకలు**

UPTO **50%** వరకు డిస్కౌంట్

పట్టుచీరలు, వర్క్ చీరలు, డిజైన్ శారీస్, విలేజ్ కాటన్, సౌత్ కాటన్, ఐశ్వర్య పట్టు చీరలు

PURE UPPADA PATTU SAREES
ప్యూర్ ఉప్పాడ పట్టు చీరలు
1+1
1 చీర కొనండి
1 చీర ఉచితంగా పొందండి


BOMMANA BROTHERS
JAGADAMBA CENTRE
VISAKHAPATNAM

బెంగుళూరు పట్టు శారీస్
రూ॥ 999/–
1 చీర కొనండి
1 చీర ఉచితంగా పొందండి

స్పెషల్ ఫ్యాన్సీ శారీస్
రూ॥ 199/- కోరా శిల్క్
రూ॥ 299/- ఫ్యాన్సీ ఉప్పాడ
రూ॥ 399/- డాకోటా శారీస్
రూ॥ 499/- శ్రీమంతుడు శారీస్
రూ॥ 599/- ఫ్యాన్సీ చెందేరి శారీస్
రూ॥ 699/- షీఫాన్ శారీస్
రూ॥ 799/- జార్జిట్ వర్క్ శారీస్
రూ॥ 999/- బెనారస్ ఫ్యాన్సీ శారీస్

JC DESIGNS 9866113513 / 9985656511

2 క్రైస్తవనాడు ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక 1-15 డిసెంబర్ 2015




(మొదటిపేజీ తరువాయి )

ఓ మనిషి మానవతా దృక్పథంతో మరో మనిషికి సాయం చేస్తే ఆ మనిషిని దేవునితో పోల్చుట చూస్తున్నాం. ఆపదల్లో ఆదుకున్న వారినీ దేవునితో సమానం చేసి మాట్లాడుటా తెల్సిందే. "ఓ మనిషిని 'దేవుడులాంటివారు' అని పోల్చతగునేమోగాని దేవుడనతగదు." అవునా కాదో మీరాలోచించాలి.

దేవుడు 'పరిశుద్ధుడు' అని ఘంటాపథంగా బైబిలు చెబుతుంది. 'పరిశుద్ధుడు' అని ఓ మనిషి తన జీవితకాలమంతటిలోను పిలిపించుకోలేడు.. పిలిపించుకోరాదు. ఎందుకంటే ఇంకా జీవించి ఉన్నాడు కాబట్టి చనిపోయేలోపు ఆ మనిషి జీవితం ఎలా ఉంటుందో ఎరుగుట జరిగే పని కాదు. పరిశుద్ధత పోగొట్టుకొనే అవకాశం జీవితంలో ఏక్షణమైనా సంభవించవచ్చు. ఇది నమ్మకతప్పదెవరైనా! అందువల్లే యేసుక్రీస్తు జీవించిన దినాల్లో ఓ వ్యక్తి యేసుని 'సద్భోధకుడా' అని సంభోధిస్తే ఆయన ఒప్పలేదు. దేవుడొక్కడే 'సత్పురుషుడని' యేసు ఆ వ్యక్తికి చెబుతూ అక్కడున్న వారికావిషయాన్ని తేటతెల్లం చేసినట్లు బైబిల్లో చదువగలం. అప్పటి వరకు ఎటువంటి మచ్చా తన జీవితంలోలేకున్నా ఆ పిలుపును యేసు ఒప్పలేదు. అందుక్కారణం.? ఆయనప్పటికీ జీవించే ఉన్నారు. ఎవరైనా మనల్ని అలా పిలిచినా మనమా ఘనత దేవునికే ఆపాదించాలని దానివల్ల లోకానికో పాఠం నేర్పారు యేసు. అదే మాకు మాదిరి.

మరణము వరకు పరిశుద్ధత కలిగిజీవించారు యేసు. అది అసామాన్యమైన సంగతి. అది ఆయనకే చెల్లింది. చరిత్రలో ఇప్పటివరకు అలా జీవించిన వారెవరూ ఉన్నట్లు దాఖలాలు లేవు. 'మంచిగా జీవించుట వేరు. 'పరిశుద్ధత' కలిగి జీవించుట వేరన్నది గ్రహించాలి.' యేసు మంచిగా జీవించారు. గొప్పగా జీవించారు. మరి ముఖ్యంగా ఎంతో కష్టతరమైన పరిశుద్ధ జీవన విధానాన్ని లోకానికి కన్పరచారు. బైబిలు ద్వారా సాక్ష్యమిచ్చారు.

దైవాంశసంభూతులంటూ ఆస్తులు, విల్లాలు, విలాసవంతమైన రాజప్రసాదాల వంటి స్థిరాస్తులు, చరాస్తులు కూర్చుకొనే వారెందరి గురించో మనం విన్నాం.. వింటున్నాం. ఆధ్యాత్మిక ముసుగులో ఆస్తుల సంపాదనకే అధిక ప్రాధాన్యమిస్తున్న వారినీ చూస్తున్నాం. అందు అన్ని మతాల వారూ ఉన్నారు. క్రైస్తవులని పించుకొంటున్న వారికీ మినహాయింపులేదుకాని యేసు మాత్రం లేరు. ఆయనకున్న అప్పటి శిష్యులూ లేరని బైబిల్లో వ్రాయబడినవే రుజువు పరుస్తాయి. విశ్వసృష్టే దేవునిది. అందు భూగోళం ఓ చిన్న గ్రహం. ఆ గ్రహంలో కొన్ని ఎకరాల భూమి ఆయనకు అవసరమా? అలాగే వజ్రవైఢూర్యాలు, బంగారం, తదితర వస్తువులు ఆయనకెందుకు? ఆలోచించాలి! అవేవీ ఆయనకు అక్కర్లేదు. అవన్నీ పిల్లలమైన మన కోసమే. లోకాన ఉన్నవారందరూ ఆయన పిల్లలే. ఒకరు ఎక్కువ, మరొకరు తక్కువ అన్న భావన మనుష్యుల్లోనేగాని దేవునిలో లేదు. ఆయనకు అందరూ సమానమే. అట్టి దేవున్ని తన శరీరమందు బ్రతుకుకాలంలో యేసు చూపారు. నన్ను చూస్తే ఆయన్ను చూచినట్లేనని దేవుని గురించి చెప్పారు. నా ప్రియకుమారుడు అని దేవునిచే పిలువబడ్డారు. మా బోటివారనేకులచే కొనియాడ బడుచున్నారు. మరనేకులకు ప్రకటించబడుచున్నారు. తన్ను అంగీకరించిన వారందర్నీ తన స్వరూపానికి మార్చుకొనేందుకు బైబిలు వాక్య సారాంశంగా మా చెంత ఉన్నారు. మా హృదయాన నిండుతూ మమ్మల్ని దినదినానికి ఆ సారాంశమే మార్పుకు గురిచేస్తుంది. లోకానికి కన్పరుస్తుంది. వాటిని చదివిగ్రహించి ఆచరణలోచూపేవారే క్రైస్తవులు. ఆచరణే మమ్మల్ని ఆయన మార్గాన నడిపిస్తుంది. తుదకు ఆయనలా మారుస్తుందన్నది బైబిలు భరోసా. క్రైస్తవులందరి ప్రగాఢ నమ్మకం. మమ్మల్ని దేవుని యెదుట పరిశుద్ధులుగా ఆ యేసు మాటలు, చేతలే నిలబెడతాయి. మాకు భయం కల్గించేవి ఆయన మాటలే. 'నేను పరిశుద్ధుడను మీరును పరిశుద్ధులుగా ఉండాలన్నారు'. అలాగే నాడున్న సమాజాన్ని 'నాలో పాపముందని మీలో ఎవడు స్థాపించును' అనీ ప్రశ్నించారు. పై రెండు మాటలు మమ్మల్ని ఎంతో భయానికి గురిచేస్తుంటాయి. అలా అనేందుకు ఎంత దమ్ముండాలి? ఎంత నిబద్ధత కలిగి జీవించాలి. ఆ మాదిరి చూపాలంటే మేము అలా ప్రశ్నించాలిగా? అందుకే యేసు మాటలు కొన్ని మమ్మల్ని భయపెడుతుంటాయి. దేవునిలో 'భయభక్తులు' కలిగి ఉండేట్లు చేస్తుంటాయన్నది నిస్సందేహం.

యేసులా ఈ లోకాన ఎవడూ ఎప్పుడూ ఎక్కడా పై విధంగా ప్రశ్నించలేదని మేం వింటుంటే మా ఆశ్చర్యానికి, ఆనందానికి అవధులే ఉండవు. అందుకే యేసుక్రీస్తుని బైబిలును బట్టి 'పరిశుద్ధుడైన దేవునిగా' పూజిస్తుంటాం. ఆ పరిశుద్ధుడైన దేవుని మరనేకులకు పరిచయం చేస్తుంటాం.. ప్రకటిస్తుంటాం. అది ఆయన తన్ను వెంబడించే వారికి అప్పగించిన 'పని' అని బైబిలు చెబుతుంది. 'పని'వాడు జీతానికిపాత్రుడన్నారాయన. అందుకే ఆ పని నెరవేర్చుటకే క్రైస్తవుల ఆరాటం..పోరాటం. ఆయనే మా విమోచకుడు. అందుకు 'దేవునికి స్తోత్రము'.

మన ప్రభువైన యేసుక్రీస్తుని అనేక నామములతో వర్ణిస్తూ వ్రాసే భాగ్యాన్ని మాకు కలిగిస్తున్న 'దేవునికి స్తోత్రము'. ఇలా క్రైస్తవేతరులకు సువార్తలా, క్రైస్తవులకు ఓ పాఠంలా ఉన్న రచనలు ఇప్పటి వరకు రాష్ట్రంలో మరే పేపర్లోను చూడలేదని పాఠకులైన మీరంటున్నప్పుడు దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లిస్తుంటాం. ఈ రచనల్లో క్రైస్తవేతరులకు సంబంధించిన గ్రంథాలు, వారి విశ్వాసాల జోలికి గాని వెళ్లకుండుట ఓ ప్రత్యేకతన్నది మీరిస్తున్న కితాబే. రాబోవు దినాల్లోను ఇలా మరిన్ని రచనలు చేసేట్లు మా కొరకు మీ మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోవాలని కోరుతున్నాం.


**క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమపరుస్తున్నప్పుడు మనలో కొందరిలా ఇతరుల గ్రంథాలు, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. -ఎడిటర్**

# తెలుసుకుందాం!

**★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును**




❖ ఒకటో తరగతి చదివే పిల్లలకు సైతం సుమారు 200 కంపెనీల 'లోగో'లను గుర్తుంచుకునేంత జ్ఞాపకశక్తి ఉంటుంది.




❖ జిరాఫీ గుండె రెండు అడుగుల పొడవు ఉంటుంది. బరువు సుమారు ఇరవైనాలుగు పౌండ్లు ఉంటుంది.

❖ ఆకాశంలో మెరిసే మెరుపు వెలుగు ఎంతుంటుందో ఎప్పుడైనా ఆలోచించారా? రెప్పపాటులో మెరిసి మాయమయ్యే ఆ వెలుగు వంద మిలియన్ ఓల్టుల విద్యుత్‌కు సమానం.



❖ పిల్లులు తియ్యని పదార్థాలను అంతగా ఇష్టపడవట!





**భూమ్మీద మనుష్యులందరూ కలసి వినియోగించే శక్తికన్నా సూర్యుడి నుంచి భూమికి చేరే శక్తి 6000 రెట్లు అధికం!**

# సునామీ వల్లే ప్రాచీన యూరప్ నాగరికత అంతరించింది!



3,500 ఏళ్ల క్రితం గ్రీసులోని 'మినోవన్ నాగరికత' అకస్మాత్తుగా అంతరించిపోవటానికి సునామీ కారణమై ఉండవచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఆ ప్రాంతంలో లభించిన ఆధారాల వల్ల ఈ అభిప్రాయం కలుగుతోందన్నారు. గ్రీసులో క్రెట్ అన్న ద్వీపంపై మినోవన్ నాగరికత అనేక వందల ఏళ్ల పాటు వర్ధిల్లింది. యూరప్‌లో ఇతర ప్రాంత ప్రజలు చాలా వెనకబడి ఉన్న రోజుల్లోనే మినోవన్లు భవనాలు, రహదారులు నిర్మించుకున్నారు. అలాంటి నాగరికత క్రీస్తుపూర్వం 1500 ప్రాంతంలో అకస్మాత్తుగా అంతరించిపోవటం పురాతత్వ పరిశోధకులకు అంతుబట్టని చిక్కుముడిగా ఉండిపోయింది. అయితే తాజాగా లభించిన మినోవన్ల నిర్మాణ సామాగ్రి, కళాకృతుల్లో సముద్ర అట్టడుగు ప్రాంతాల్లో ఉండే సూక్ష్మ జీవుల అవశేషాలు కనిపించటంతో శాస్త్రవేత్తలు వాటిపై పరిశోధనలు జరిపారు. దీనిద్వారా అప్పట్లో క్రెట్ ద్వీపానికి సమీపంలో ఉన్న ఒక అగ్నిపర్వతం పేలి సముద్రంలో అలజడి పుట్టి సునామీ వచ్చి ఉంటుందని, దాని ఫలితంగానే మినోవన్ నాగరికత తుడిచిపెట్టుకుపోయి ఉంటుందన్న అంచనాకు వచ్చారు. ప్రఖ్యాత గ్రీకు తత్వవేత్త ప్లేటో తన రచనల్లో అట్లాంటిక్ అన్న నగరరాజ్యం నీళ్లలో మునిగిపోయిందని పేర్కొన్నారు. ఆ అట్లాంటిసే మినోవన్ నాగరికత అయ్యుంటుందని శాస్త్రవేత్తలు అంటున్నారు.

సముద్రజలములను పిలిచి వాటిని భూమి మీద పొర్లి పారజేయువాడు ఆయనే ★

## ...ఇవా దేవుని సేవలు?!

**● చర్చి కడిగితే సేవ? ● చర్చిలో కుర్చీలు, చాపలు వేస్తే సేవ?**

**● వాల్‌పోస్టర్లు అంటిస్తే సేవ? ● మీటింగుల పాంప్లెట్స్ పంచడం సేవ?**

ఇలా సేవంటూ లేఖనాల్లో అవగాహనలేని వారిని, అమాయకుల్ని, యవ్వనస్థులైన స్త్రీలను, యువతను వాడుకొంటూ తమ పబ్బం గడుపుకుంటున్న పాస్టర్లు ఉండుట దౌర్భాగ్యం. పాస్టర్ల కుటుంబాల్లో పిల్లలు, స్త్రీలు, యవ్వనస్థులు మాత్రం ఆ సేవలు(?) చేయరు! వారికి ఆ సేవల ద్వారా లభించే ఫలితం అక్కర్లేదా అని ఆ యా సంఘటనలను, తద్వారా వీధుల్లో జరిగే చర్చలను చూస్తున్న వింటున్న అనేకమంది బాధపడుతున్నారు. ఆ పాస్టర్లు చేస్తుంది లేఖనానుకూలమా అని ప్రశ్నిస్తున్నారు. దీనికి అటువంటి పాస్టర్లేం చెబుతారో మరి! - బ్రదర్ వైకెయార్

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



# తృప్తి... కలిగుండాలి!

ఉన్నదాంట్లోనే తృప్తికలిగుండాలని అందరూ చెప్పేవారే! కాని ఆచరించేవారే అతి తక్కువ. నిజానికి ప్రతి మనిషి అలానే తృప్తిచెందడం మొదలెడితే పురోగతి అక్కడితోనే ఆగిపోయుండేదన్నది నిజం! ఎందరో మహానుభావులు ఉన్నవాటితోనే సరిపెట్టుకోక సాటిమానవులకు మరింకేదైనా మేలు చెయ్యాలని ఆశించారు. వారి కృషి ఫలితంగానే మన తరం వారందరం ఎన్నో ప్రయోజనకరమైన వస్తువులను, వైజ్ఞానిక పరికరాలను చూడగలిగాం, ఇకముందు కూడా మరెన్నో చూడగలం. అట్టివాటినెన్నిటినో కనిపెట్టి రాబోయే తరాలకు అందించిన మహానుభావులను ఈ సమయంలో ఓ సారి తలంచుకొని కృతజ్ఞతలర్పిద్దాం. అయితే వారు ఉన్నవాటితో తృప్తిచెందలేదంటే కారణం.... దానికో అర్థం పరమార్థం ఉన్నాయని, వారి అసంతృప్తే మరెన్నో ఆవిష్కరణలకు నాంది అయిందని మనకు తెలుసు. వారు సాటివారికోరకు మేలైనవి అందించారు. అలా అందించుటకు ఆ యా సమయాల్లో వారి దగ్గరున్న వనరులనే వినియోగించుకున్నారు. వాటితోనే తృప్తి చెంది రాబోవు తరాలకు అనుహ్యమైన వాటిని అందించారు. వారి తృప్తిలో సంతృప్తి కనబడుతుంది. వారి అసంతృప్తి తర్వాత తరాలకు దీవెనగా మారింది. ఆలోచిస్తే ఇందెంతో గొప్ప విషయంగా కన్పడుతుంది. మరి నేటి దినాల్లో మనిషి తృప్తి దేంట్లో చెందాలి? అసంతృప్తి దేంట్లో చెందాలి? అన్నది ఆలోచించాలి.

(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పు చేర్పులతో మరలా ఇవ్వడమైంది!)

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తిము..... మా కొరకు ప్రార్థించుడి"

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

బ్రదర్ వై.లీలా రవిరాజు

బైబిల్ / దేవుని మాట × సైన్స్ శాస్త్రజ్ఞుల / మాట



**గర్భమునుండి నన్ను తీసినవాడవు నీవే గదా నేను నా తల్లియొద్ద స్తన్యపానము చేయుచుంటిగా నీవే గదా నాకు నమ్మిక పుట్టించాలని. గర్భ వాసినైనది మొదలుకొని నాకు ఆధారము నీవే... నా తల్లి నన్ను కన్నది మొదలుకొని నా దేవుడవు నీవే.** ★

దేవుడు ప్రణాళికలో ప్రాముఖ్యమైనది గర్భంలోని శిశువును భూమిమీదకు తీసుకొని రావటం, ఆ తర్వాత ఆ శిశువు ఎదిగి, దేవునిలో జీవించి తిరిగి తన చెంతకు చేరడం. కాబట్టి శిశువు ఈ లోకంలోకి వచ్చాక ఆ శిశువు దేవునికోసం తన జీవితకాలం పనిచేసి, తిరిగి దేవుని యొద్దకు చేరేందుకు శిక్షణనిచ్చేది దేవుని వాక్యమేనన్నది క్రైస్తవులమైన మనకు తెలుసు. అందుకు అనుగుణంగానే మన ఆలోచనలు సాగాలి. ఆచరణలు ఉండాలి. మనం సామాన్యంగా ఆలోచించే ప్రతి విషయం వెనుక దేవుని దివ్యమైన ప్రణాళిక ఉందని ఎరగాలి. పెళ్ళికాగానే సంవత్సరం సంవత్సరన్నరలో పండంటి బిడ్డను తెచ్చి ఇవ్వాలని అందరూ కోరుట సహజం. సాధారణంగా అందరి జీవితాల్లో జరిగేదిదే! కాని ఆ పని వెనుక ఎంత ఎక్కువ ప్రణాళిక ఉందో ఆ మాట అన్న వాళ్లకేగాని, విన్నవాళ్లకేగాని తెలియదు. దేవునికి మాత్రమే తెలుసు. తల్లి గర్భం ధరించినది మొదలకొని బయటకు వచ్చేవరకు ఎంత పని ఉందో మనం అర్థం చేసుకోవాలన్నదే మొదట్లో ఇవ్వబడిన దేవుని వాక్య సారాంశం.

దేవుని కోసం దావీదు ఇలా అన్నారని దేవుడు వ్రాయించారు.

**గర్భవాసినైనది మొదలుకొని నాకు ఆధారము నీవే.** ★

అంటే తల్లి గర్భంలో ప్రవేశించినప్పటినుండి మనుష్యులందరికి ఆయనే ఆధారం. అందువలన పుట్టిన బిడ్డలందరూ దేవుడుని దృష్టిలో సమానులే. ఆయనకు ఎటువంటి బేధం లేదు. పక్షపాతం అసలే లేదు. మనుష్యుల్లోనే అనేక బేధాలు,పక్షపాతాలు. తద్వారా మతపరంగా, కులపరంగా వేరైపోవుట చూస్తున్నాం. దేవుడు క్రైస్తవులకే తండ్రియైన దేవుడు కాదు. ఆయన అందరి తండ్రి. అందుకు నిదర్శనంగా మోషేచే వ్రాయబడిన దేవుని వాక్యం.

**సమస్త శరీరాత్మలకు దేవుడవైన దేవా.....** ★

మనుష్యుల్లో అనేకులను, అందులో కొందరిని అనగా మనలాంటి వారిని ఏర్పాటు చేసుకొని మన ద్వారా అందరిని (దేవుడంటే తెలియని వారని) దేవునిలోకి తీసు కుని రావాలని దేవుడు కోరుకుంటున్నారు. తల్లి గర్భంనుండి బయటకు వచ్చిన బిడ్డను చూచిన వారందరూ ఆ బిడ్డ అలా ఉన్నాడు, ఇలా ఉన్నాడని అనుకొనుట చూస్తుంటాం. ఆ శిశువును ఎంతో జాగ్రత్తగా చూడాలని ఆరాటపడిపోతుంటారు. ఆ శిశువు భవిష్యత్‌లో ఏలోటూ రాకుండుటకే ప్రతీ విషయంలో ఎన్నో ప్రణాళికలు వేస్తుంటారన్నది జగద్విదితం. కాని ఆ శిశువుకి తన తల్లిదండ్రులు ఇన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలియదు. ఆ శిశువు నవ్వుతుంటే ఆ తల్లిదండ్రులు ఎంతో మురిసిపోతుంటారు. ఆ శిశువు కోరికలను తీర్చుటకై ఎంతో ప్రయాసపడుతుంటారు. తద్వారా వారెంతో ఆనందం పొందుతుంటారు. వారి కోరికలను కూడా వదిలి వారి బిడ్డ కోరికలను తీర్చుటకు ఆరాటపడుతుంటారు. అలాగే భూమ్మీద పుట్టిన ప్రతి మనిషికి కోరికలు అనేకంగా ఉంటాయి. వాటిని పొందుటకు అనేక శ్రమలు పడుతుంటారు. అది పొందకపోతే, పొందిన వాటితోనే జీవితాన్ని గడిపేస్తారు. స్థిరపడి ఒక స్థాయికి వచ్చిన తరువాత వారికి పెళ్ళి, పిల్లలు. ఆ పిల్లలను పెంచుటలో అనేక విధములైన జాగ్రత్తలు. వారిని మంచి స్థితిలో చూడాలని ఆశలు. ఆ పిల్లలు స్థిరపడిన తరువాత వారిమీద ఆదారపడి, ఉన్న కొద్ది జీవితాన్ని జీవించటం. అటూ తరువాత వారికి మరణం సంభవించి ఈ లోకంలో తమ జీవితాన్ని చాలించి వెళ్ళిపోతారు. వారు మరణించిన తరువాత సంతాప సభలు చేస్తూ, కుటుంబ సభ్యులు రెండుమూడు రోజులు గుర్తుంచుకుంటారు. తరువాత ఎవరి పని వారిది. ఇలానే వారి పిల్లలు జీవితంలోనూ జరుగుతుంది. ఇది తరతరాలుగా జరుగుతున్న నిత్య సత్యం. ఇందుకేనా మన జన్మ? తరతరాలుగా ఇలా జీవించుటకేనా? అలా ఎన్నటికీ కాకూడదు. శిశువు పుట్టక మునుపు తల్లి గర్భంలో దేవుడే ఆధారం. గాని అనేక బిడ్డలు పెరిగి పెద్దైన తర్వాత జీవించే జీవితంలో 'దేవుడు' అన్న పదానికే చోటులేకుండుట చూస్తుంటాం. అనేకులు దేవున్ని నమ్మిన వారు దేవునిపై ఆధారపడటం అంతగా కన్పడదు. నామకార్థానికే వీరికి దేవుడు. ఇదంతా ఆలోచిస్తే దేవునిపై ఆధారపడుతూ జీవిస్తున్న వారికి కొంత బాధాకరంగానే ఉంటుంది. ఇది చదువుతున్న మీరు కూడా ఆలోచించాలి! జీవితంలో 'దేవుడు' అన్న పదానికి ఎంత విలువుంచారో? ఎంత వరకు ఆధారపడ్డారో? గర్భంనుండి ఎంతో జాగ్రత్తగా బయటకు తీసిన దేవుడు మనలను జీవితాంతం జాగ్రత్తగా చూడరా? గ్రహింపులోపంవల్లే ఈ కొద్ది జీవితాన్ని సార్థకత చేసుకొనుటలో ప్రయాసపడుతుంటారేగాని మన:శాంతిగా బ్రతకుటలో అనేకులు విఫలమౌతున్నారు. ఇది వారి సుఖజీవనానికి వారినే ఉత్తరవాదులు చేస్తుందనుట నిజం కాదంటారా? అవుననే చెప్పాలి. ఎంత డబ్బున్నా సుఖంగా జీవిస్తున్నారని చెప్పలేరు. అన్ని ఎదుటే ఉంటాయి. గాని మన:స్ఫూర్తిగా తినలేరు. ఈలోకంలో చరస్థిరాస్తులు ఎన్నున్నా వాటిని అనుభవించే అవకాశం ఉండకపోవుట చూస్తున్నాం. దానిక్కారణం ఆరోగ్యం లేక మరేదైనా కావచ్చు. ఈలోకంలో చరస్థిరాస్తులకై వెంపర్లాడనివాడు దేవునిలో ఎంతో సంతోషంగా ఎదుగుతుంటాడు. పైన చెప్పుకున్నట్లు అన్నీఉన్నా కూడా ఏమీ అనుభించలేనివారు తమ కున్న చరస్థిరాస్తులను దైవాశీర్వాదంగా చెప్పుకొనుట అనేక సార్లు వింటుంటాం. ఇది ఆశీర్వాదమా?! అన్నీ ఉండి అనుభవించే స్థితి లేకపోతే దానిని దేవుడు ఆశీర్వాదమనలేదు. ఏదీ లేకపోయినా కుటుంబం యావత్తూ ప్రార్థనచేస్తూ సంతోషంగా భోజనం చేయుట ఆశీర్వాదమని దేవడు తన గ్రంథంలో వ్రాయించారు. లోకంలో మన జీవన విధానం ఎలా ఉండాలోనన్నది తెలిపేందుకు అవసరమైన ప్రతీ మాట దేవుడు బైబిల్లో వ్రాయించారు. మనం వాటిని అనుసరిస్తే చాలు. మన బ్రతుకులు ఆనందంగా ఆశీర్వాదకరంగా ఉంటూ లోకస్థులకు మాదిరిగా కన్పడతాయి. ఇది క్రైస్తవులందరూ ఎరుగుట అవశ్యం.

**మీరును మీ దేవుడైన యెహోవా మిమ్మునాశీర్వదించి మీకు కలుగజేసిన మీ కుటుంబములును మీ దేవుడైన యెహోవా సన్నిధిని భోజనముచేసి మీ చేతి పనులన్నిటియందు సంతోషింపవలెను.** ★

పై వాక్యంలో వలే ఉండేందుకు ప్రతీవారు ప్రయత్నించాలి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 8885362270 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

Online A/C : CHRISTAVANAADU, Current A/C : 13 96 111 00 00 00 52
Andhra Bank, Adarsha Nagar Branch, Visakhapatnam - 530 040
IFSC Code : ANDB0001396

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 410 / 1 / 2, Ambedkar Nagar, Arilova,
Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601 / 9490266640

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 8885362270

# క్రీస్తు యొక్క వధువు


బిషప్ ఎం.ఎ.పాల్

పరిశుద్ధ గ్రంథం క్రొత్తనిబంధనలో సంఘముయొక్క ప్రారంభము మరియు దాని నిర్మాణము గూర్చి ఎంతో బాగా తెలిసుకోగలము. సంఘమనగా యేసుక్రీస్తు శరీరమైయున్నది. నీవు నేను మరియు రక్షణ పొందిన ప్రతి విశ్వాసి సంఘములో భాగముగావున్నాము. సంఘము అనేక రీతులుగా పోల్చబడి (సాదృశ్యముగా) యుండుట మనము దేవుని వాక్యములో చూడగలము.

**సంఘము యొక్క సాదృశ్యములు**

క్రీస్తుశరీరము - ఎఫెసీ 1:22-23, కొలసీ 1:24
పరిశుద్ధుల సమాజము - కీర్తన 89:7
యధార్థవంతుల సభ - కీర్తన 111:1
యెహోవా నాటిన కొమ్మ - యెషయ 60:21
దేవుని సంఘము - అ.కార్య 20 : 28
జేష్టుల సంఘము - హెబ్రి 12:23
జీవము గల దేవుని సంఘము - 1 తిమోథి 3:15
జీవముగల దేవుని పట్టణము - హెబ్రి 12:22
పావురము - ప. గీ 2:14, 5:2
పరలోకమందును భూమియందును గల కుటుంబము - ఎఫెసీ 3:15
దేవుని మంద - యెహెజ్కేలు 34:15, 1 పేతురు 5:2
దేవుని కట్టడము - 1 కొరింథి 3:9
దేవుని స్వాస్థ్యము - యోవేలు 3:2, 1పేతురు 5:3
దేవుని వ్యవసాయము - 1 కొరింథి 3:9
బంగారు దీప స్తంభము - ప్రకటన 1:20
దేవుని నివాసము - ఎఫెసీ 2:22
పరలోక సంబంధమైన యెరుషలేము - గలతీ 4:26, హెబ్రి 12:22
పరిశుద్ధ స్థలము - యెషయ 57:15
గొఱ్ఱెపిల్ల భార్య - ప్రకటన 19:7, 21:9
నూతన యెరుషలేము -ప్రకటన 21:2
దేవుని ఆలయము - 1కొరింథి 3:16
ద్రాక్షావల్లి - యెహాను 15:1,2

**వధువు లేక పెళ్ళికుమార్తె సాదృశ్యము**

సంఘము వధువు లేక పెళ్ళికుమార్తెగా కూడా సాదృశ్యముగా ఉన్నది.

వధువు సంఘము యేసుక్రీస్తు యొక్క సారూప్యములోనికి మలచబడుటకు పిలువబడినది. ఎవరిని ముందుగా ఎరిగెనో వారు తన కుమారునితో సారుప్యము గలవారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను -రోమా 8:29, ఎఫెసీ 4:11-13

ఏదేను వనములో దేవుడు ఆదాము కొరకు ఒక వధువును సృష్టించెను. ఆయనకు సాటియైన సహాయము కలుగజేసెను -ఆది 2:18

వధువు అనగా "సరియైనదిగా, యుక్తమైనదిగా, అమర్చబడినదిగా మరియు దత్తత చేయబడినదిగా" లమ్‌సా అనే ఇంగ్లీషు తర్జుమా తెలియజేయుచున్నది.

1. దేవుడు మరియు ఆయన ప్రజల మధ్య వైవాహిక బంధము అనేది ప్రత్యేకించి నూతన నిబంధన ఆలోచన మాత్రమే కాదు గాని ఇది పాత నిబంధనలో కూడా ప్రత్యక్షపరచబడిన ఆలోచన.

నిన్ను సృష్టించినవాడు నీకు భర్తయైయున్నాడు అని దేవుడు తన ప్రజలతో మాట్లాడుచున్నాడు - యెషయ 54:5 యెజె 62:3-5, హోషెయ 2:19-20.

2. యేసు తనను తానే పెండ్లికుమారునిగా ప్రత్యక్షపరచుకున్నాడు.

3. బాప్తిస్మమిచ్చు యోహాను యేసుని గూర్చి చెప్పుచు పెండ్లికుమారునిగా వర్ణించెను. యోహాను 3:28-30.

4. పవిత్రురాలైన కన్యకగా ఒక్కడే పురుషునికి అనగా క్రీస్తుకు సమర్పింపవలెనని మిమ్మును ప్రధానము చేసితిని అని పౌలు చెప్పుచున్నాడు. 2 కొరింథి 11:2

5. చివరిగా వధువు యేసుక్రీస్తులో వివాహమైనట్లు మనము చూడగలము. ప్రకటన 19: 6-8,21:2, 9-11.

6. వధువు అన్నప్పుడు స్త్రీలు మరియు పురుషులు తికమక చెందవలసిన అవసరము లేదు. స్త్రీ మరియు పురుషులు ఇద్దరు దేవుని కుమారులుగా బైబిల్ గ్రంథములో పిలువబడుచున్నారు. దేవునితోగల సంబంధములో పురుషులు, స్త్రీ అని భేదము లేదు. క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరూ క్రీస్తును ధరించియున్నారు. గలతీ 3:26-28.

7. వధువు యేసుక్రీస్తును సంపూర్ణమైనదిగా అర్పించుకానినది. ఇది ఉన్నతమైన మర్మము- క్రీస్తును గూర్చియు, సంఘమును గూర్చి చెప్పబడుచున్నది.

1 కొరింథి 15 : 45-49లో ఆదాము (తప్పిపోయిన వాడు) మరియు యేసు (పరలోకమునుండి వచ్చిన రెండవ మనుష్యుడు) గూర్చిన ఉపమానము ఇయ్యబడినది. దేవుడు మొదటి ఆదాము కొరకు తగిన యుక్తమైన వధువును అనుగ్రహించెను. ఆలాగుననే ఆయన కడపటి ఆదాము అయిన యేసుక్రీస్తుకు తగిన వధువును సిద్ధపరచుచున్నాడు.

క్రీస్తు వధువు ఎవరు? క్రీస్తు యొక్క వధువని సంఘమును గూర్చి మాట్లాడినప్పుడు ఈ లోకములో జీవిస్తున్న మనము క్రీస్తు యొక్క వధువుగా ఆయనతో సంబంధము కలిగి యుండాలి. అందరూ పరలోకపు పెండ్లికుమారునితో అద్భుతమైన, అన్యోన్యమైన, సన్నిహిత సంబంధము కలిగి యుండలేరు.

1. క్రైస్తవులందరూ క్రీస్తులో వివాహము కొరకై ప్రధానము చేయబడిరి. కాని అందరూ క్రీస్తును నమ్మకముగా మరియు పరిశుద్ధమైన భక్తిలో కొనసాగలేకపోతున్నారు. కొంతమంది క్రీస్తు మీద కాకుండా ఇతర వాటి మీద వారి ఆపేక్షను పెట్టుకొనియున్నారు. అది ఆత్మీయ వ్యభిచారము. ఇది మనకు తగిన జీవితము కాదు - యాకోబు 4:4.

2. ఎల్లప్పుడు ప్రార్థన చేయుచు మెలకువగా ఉండాలి - లూకా 12:36. క్రీస్తు యొక్క వధువు మచ్చయైన, కళంకమైన లేక పరిపుర్ణంగా వుండునట్లు సిద్ధపడాలి - ఎఫెసీ 5:25-27.

3. అంత్యకాలములో సంఘము కొలబద్దతో తూచబడును. ఆ కొలబద్ద ప్రమాణ విలువ యేసుక్రీస్తు సంపూర్ణతకు సమానమైన సంపూర్ణతగా వుండాలి. అందు కొరకే సంఘము యొక్క పరిపూర్ణత కొరకు పౌలు ప్రార్థన చేయుచున్నాడు. సంపూర్ణులై ఉండాలి అని 2 కొరింథి 13 :11లో చెప్పుచున్నాడు.

## చాకిరేవు

-ఎడిటర్

# ఫెలోషిప్పులు - లాభనష్టాలు

తెలుగు రాష్ట్రాల్లో అనేక పాస్టర్ల ఫెలోషిప్పులు జరుగుతున్నాయి. వారంతా నెలకోసారి కూడుకొంటుంటారన్నది విదితమే. ఈ ఫెలోషిప్పుల్లో అనేకచోట్ల వారిలోవారికే ఐక్యత కన్పడదన్నది నిజం. ఆ యా ఫెలోషిప్పుల్లో పాల్గొన్న ఎవరైనా ఆ విషయాన్ని ఇట్టే గమనించగలరు. కొన్ని ఫెలోషిప్పుల్లో అసలు ఎలక్షన్లే జరగవు. కొన్నింటిలో జరిగినా నామ మాత్రంగానే ఆ యా ఎన్నికలుంటాయి. ధనబలం జనబలం ఉన్నవారే అధ్యక్ష కార్యదర్శులౌతారు. ఒకవేళ ఎవరైనా ఎదురుతిరిగినా, పశ్నించినా మరుసటి మీటింగులో వారు కానరారు. ఈ ఫెలోషిప్పుల వల్ల అందరు ఒకచోట కూడుతారు అన్నది లాభమైతే... వారంతా ఏక భావం కన్పరచక పోవడం బహునష్టం. తద్వారా జరిగే అనేక పరిణామాలు చూస్తుంటే ఎవ్వరికైనా బాధ అన్పించక మానదు. వీరిని బట్టి ప్రభువు నామం ఎంత ఘనపర్చబడుతుందో ఎరుగనిదెవ్వరు? అని ప్రశ్నించు విశ్వాసులెందరోగలరు. కొన్ని ఫెలోషిప్పుల ఛైర్మన్లు, అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శులకు మంచి సాక్ష్యమే ఉండదు. కుటుంబ సాక్ష్యమైతే అసలే ఉండదు. మరి వారెలా ఆ పదవిలోకి వచ్చారని ప్రశ్నిస్తే... వారు ప్రతినెల ఫెలోషిప్పుకు సహకరిస్తారన్నది ఒకటే కారణంగా గుర్తించగలం. ప్రతినెలా అధికమొత్తం ఇస్తే ఛైర్మన్. తక్కువిస్తే మరో పదవి. ఇలా ఉంటుంటాయి ఆ యా పదవుల్లో ఉన్న వారి జీవన విధానాలు. ఇక రాజకీయ నాయకులను ఆకట్టుకొనుటకు ఈ ఫెలోషిప్పుల 'నాయకులు' తెగ ఆరాటపడుతుంటారు. అందుకోసం మిగితా మెంబర్లను బురిడీ కొట్టించుటకు ఎన్ని కథలైనా అల్లుకు పోతుంటారు. వారూ వారికున్న అవసరాల్ని బట్టి ఆ యా కథల్ని నమ్మకతప్పదు! తర్వాత మోసపోకా తప్పదు!! రాజకీయ ఎలక్షన్లు వస్తే అట్టి ఫెలోషిప్పుల అధినాయకులకు పండగే పండగ. ఎలక్షన్లలో పాల్గొంటున్న ఆ యా నాయకులందర్నీ తమ ఫెలోషిప్పుల మీటింగులకు హాజరు పరుచుటకు నానా తంటాలు పడతారు. మొత్తానికి వారిని రప్పించి తమ పబ్బం గుడుపుకొంటుంటారు. అందరికీ మీరే గెలుస్తారని భరోసా ఇచ్చేస్తుంటారు. మీ కోసం మేమంతా అంటూ అందరికోసం ప్రార్థించేస్తుంటారు. చివరికి గెలిచేది ఒక్కరేగా! తర్వాత ఆ గెలిచిన కాండిడేట్‌నీ వదలరు. వారి దృష్టిలో పడేందుకు వారికే సన్మానాలు చేస్తూంటారు. ఎలక్షన్లలో దండుకున్న వారికి దండుకున్నంత చందాన అనేక ఫెలోషిప్పులు పనిచేస్తుంటాయి. వారిలో వారికి 'యేసు' కాడ తగవు రాకున్నా 'కాసు' కాడ తగవు వచ్చి, ఒకరిపై ఒకరు బురద జల్లుకొనుటను చూస్తుంటామని దేవునియందలి భయభక్తులు గల అనేక మంది సేవకులు, విశ్వాసులు తమ బాధను వ్యక్తపరుస్తుంటారు. ఇట్టి దౌర్భాగ్యులున్న ఫెలోషిప్‌లే అధికంగా కన్పడతాయి. వాక్యాన్ని అనగా యేసుక్రీస్తును కలిగిలేని వారి మధ్య ఐక్యతెలా ఉంటుంది? క్రీస్తును కలిగిలేని వారే దౌర్భాగ్యులు, వాక్యాన్ని ఎరిగుండుట, వాక్యాన్ని ఆసక్తిగా ఎరుగుటకు ప్రయాసపడుట క్రైస్తవులకు శ్రేయస్కరం. ఆ వాక్యాన్ని, అందలి సారాన్ని తమ బ్రతుకుల్లో ఇతరులకు కన్పరుచుటే 'భాగ్యం'. ఈ సంగతి ఎరుగనివారు సేవకులెలా అవగలరు? ఏం సేవ చేయగలరు? అని ప్రశ్నించు వారికి అట్టి ఫెలోషిప్‌ల వారు ఏం జవాబు ఇవ్వగలరు? ఆలోచించాలి!

**విశ్వాసులకో మాట! ఈ డిసెంబర్ అంతా క్రీస్తు జన్మమును గురించే వింటారు. మరలా ఆ సంగతులను మీరు వినాలంటే వచ్చే సంవత్సరం డిసెంబర్ వరకూ ఆగాల్సిందే! ఇదీ నేటి బోధకుల తీరు!!**

**'క్రైస్తవనాడు' పేపర్లు మీరు మిస్సయ్యారా?**
**అయితే ఈ క్రింది వెబ్‌సైట్ ను దర్శించండి.**
**www.christavanaadu.weebly.com**

## భలే మంచిరోజు


**వివేకవతి.జో.**
**అధ్యక్షులు**
**తెలుగు బాప్టిస్ట్ సంఘం**
**నెల్లిమర్ల, విజయనగరం, ఎపి.**

సృష్టికర్త - సుందరస్వప్నం - సాకారమైన రోజు.
మరణచ్ఛాయలు - తొలగించి - సాకారమైన రోజు.
జనక సుత ఆత్మ - పరము వీడి - పుడమి కరుదెంచిన రోజు.
ఘన త్రిత్వమౌశుద్ధాత్మ - మనుజరూపుదాల్చి
కన్యమరియకు జనియించిన రోజు! పాపనరులగని - పావనమొనర్ప
పాపరహితుండవనికే తెంచిన రోజు.
మింటను తారకవెలసి - తళుక్కుమని
తేజోకాంతులు - విరజిమ్మిన రోజు
పరమందు దూతాళి - సమాధానగీతికారవళులు - వినిపించిన రోజు
ఇమ్మహిని ఇమ్మానుయేలు - జనావళికి - తోడుగ నుండిన రోజు
యేసు నామావతారిగ ఉద్భవించి - అఘములన్ని - హరించిన రోజు
ప్రేమామృత ధారలు చిందించి - ప్రేమ ప్రవాహాలు - సదాప్రవహించుచున్న రోజు
ఇంత మంచి క్రిస్‌మస్ రోజు. విశ్వాసులందరం - ఇహమందు వెలిగెడు తారలుగ
రక్షణవార్త తెలుపుచు రాయబారులుగ - పయనించే శుభ క్రిస్‌మస్ రోజు.
దీనులగని - ప్రేమసుధలు ఒలికించిన క్రీస్తు రీతి.
ప్రేమపంచే - పండుగరోజే - నిజ క్రిస్‌మస్ రోజు - భలేమంచి రోజు.
మనలోగిళ్ల తారలు వెలిగించి - సందడిచేద్దాం
యేసే 'వెలుగు' లోకానికని - కీర్తించి - స్తుతిగానాలాలపిద్దాం.
మధురం - మధురం - మధురం - మధుర భావాలు - మంచిరోజు - భలేమంచి రోజు.

**క్రిస్‌మస్ శుభాకాంక్షలతో....**

## క్రీస్తుశకం 2016లో విడుదల!

➡ బైబిల్లోగల సంగతుల మర్మాలెన్నో వివరించే ప్రముఖుల రచనలు ➡ నేటి దినాల్లో బయల్పడుతున్న శాస్త్రీయ సంగతులను బైబిల్లో రాయబడిన వాటితో విశ్లేషిస్తూ సాగే రచనలు ➡ లోకోక్తులు.. వివరణలు ➡ జనరల్ స్టడీ బిట్స్ ➡ టిప్స్ తదితర రచనలతో 'క్రైస్తవనాడు' ప్రత్యేక సంచిక విడుదలవబోతోందని తెలిసి సంతోషిస్తున్నాం. వెల కేవలం 25 రూపాయలేనట! ఈ పేపరునందు బైబిలుకు సంబంధించిన సంగతులు దుర్బోధల్ని బయల్పరుస్తాయి. సత్యాన్ని మాత్రమే చెబుతాయి. పెద్ద బోధకులన్పించుకుంటున్న వారెందరో దుర్బోధలు చేస్తున్నారన్నది నిజం. యేసే గొప్ప బోధకులు. ఆయనకంటే పెద్ద బోధకులు ఎవరూ లేరన్నది ఎల్లవేళలా గుర్తుంచుకోండి. నేడుండి రేపుండని ఈ దుర్బోధకుల హంగూ ఆర్భాటాలను బట్టి వారిని గుడ్డిగా నమ్మకండి.. వారు చెప్పినవి బైబిల్లో అలా ఉన్నవో లేవో పరీక్షించండి.. బైబిలునే నమ్మండి. తద్వారానే స్వస్థతైనా.. ఆశీర్వాదమైనా లభిస్తాయన్నది ఎరగండి. మీ సొమ్మును దుర్బోధకులకిచ్చి వారి ఆస్తులను పెంచకండి. దేవుని సేవ విస్తరించేదుకే వాటిని ఖర్చు చేయండి. అట్టివారికే ఇవ్వండి. ఇటువంటివెన్నో సంగతులను తెలుసుకొనేందుకు నిరంతరం బోధకోసమే పోరాడే 'క్రైస్తవనాడు'నూ చదవండి.. మరనేకులచే చదివించండి. అలాగే మీ కుటుంబ ప్రార్థనల్లోను గుర్తుచేసుకోగలరని కోరుతున్నాం. - దేవుని వాక్యాభిమానులు, రెండు తెలుగు రాష్ట్రాలు



**బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే... దుర్బోధకులకు చెక్ పెట్టే....?! అనేక మర్మగర్భ వాక్య సారాంశాలు సులువుగా నేర్పే...**

**'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'**

# మందిరం

బైబిలు నందు దేవుడు మనకై ప్రేమతో వ్రాయించిన వచనాలు చూస్తే తండ్రియైన దేవుడు తనకై తాను మందిరం కట్టమని ఎక్కడా ఎవరికి చెప్పినట్టు ఎటువంటి ఆధారము కానరాదు.

ఆలాగైతే అప్పటినుండి ఇప్పటి వరకు నిర్మించబడుతూ దేవాలయాలుగా పిలవబడుతున్న మందిరాలు ఎందుకు నిర్మించ బడుతున్నాయి? ఆలోచించాలి. వాటిని గూర్చి ప్రభువు మాటలు చూద్దాం.

**నా మందిరము ప్రార్థనా మందిర మనబడును ★**

పై వాక్యంలో ఆయన మందిరము ప్రార్థన మందిరము అనబడును.... అని చెప్పిన దేవుడు.

**నా మందిరం సమస్తమైన అన్యజనులకు ప్రార్థన మందిరమనబడును. ★**

పై మాటను బట్టి చూస్తే ఆయన మందిరము "సమస్త అన్యజనులకు" ప్రార్థనామందిరమని గ్రహించాలి.

ప్రియులారా! దేవుడు బైబిలు చదువుటకు, గ్రహించుటకు మనకు సులువైన మార్గం బైబిలు నందే తెలియజేసాడు. అదెలాగో చూద్దాం....

**కొంత ఇచ్చుట, కొంత అచ్చుట యెహోవా వాక్యము 'మీకు' వచ్చును ★**

బైబిలు నందు దేవుడు 'మనకు' చెప్పాలనుకున్న మాట కొంత ఇచ్చుట, కొంత అచ్చుట వ్రాయించారు. పై వాక్యాన్ని మనం "పరిశీలిస్తే" యెహోవా "వాక్యం" అని ఉంది "వాక్యములు" అని లేదు. కాబట్టి దేవుడు చెప్పాలనుకునేది ఏదైనా దాని పూర్తి వివరణ కొంత ఒకచోట, మరికొంత ఇంకొకచోట బైబిలు నందు ఉంటుంది. అవి వెదికి, కూర్చి ఒక వరుస క్రమంలో చదివితేనే బైబిల్లో గల దేవుని ఉద్ధేశ్యాలను ఆయా వివరణలపై మనం గ్రహించగలం. ఇది తెలియకే మనలో అనేకులు ఎక్కడో, ఏదో ఒక వచనం చదివి అదేనిజమనుకొని పోరబడుచున్నారు. ఎదుటి వారు వేసిన ప్రశ్నలకు జవాబులు చెప్పలేక తడబడుచున్నారు.

ఏదైనా ఒక పుస్తకం చదువుతున్నపుడు దానికి రచయిత "ముందుమాట" లేక "రచయిత ఉద్దేశం" అని ఉంటాయి. వాటిని బట్టి ఆ పుస్తకాలు చదివి గ్రహించుటకు అవకాశం ఎక్కువ. మరి బైబిలుకు అటావంటివేవీ లేవు. బైబిలు పరిశుద్ధాత్మ దేవుని నడిపింపుచే అనేకులు వ్రాసారు. ఎవరికైనా బైబిల్లో గల "దేవుని ఉద్దేశం" అర్థమవ్వాలంటే అందుకు పరిశుద్ధాత్మ తోడు తప్పనిసరి. ప్రార్థన పరిశుద్ధాత్మ నడిపింపు లేనిదే బైబిల్లో గల దేవుని ఉద్ధేశ్యాలు లేఖనాల్లో గల మర్మాలు అర్థంకావన్నవి నిర్వివాదాంశం.

బైబిల్లో గల వాక్యాలను ఆలోచించి చదివిన వారికి సులువుగా అర్ధమవుతుంది. అటువంటి వారే బాగుగా గ్రహించగలరు, బోధించగలరు.

**యెహోవా ధర్మశాస్త్రమునందు అనం దించుచు దివారాత్రము దానిని ద్యానించువాడు ధన్యుడు ★**

పైవాక్యం ఎంతనిజమో మనకు తెలుసు. ఈ వివరణ అంతా మీకు దేవుని మాటలు సుళువుగా అర్ధం అగుటకు వ్రాసాను. ఇక మందిరం గురించి అలోచిద్దాం.

మత్తయి సువార్తలో 'ప్రార్థన మందిరమన బడును' అని వ్రాయించిన దేవుడు లూకా సువార్తలో ఇలాగే వ్రాయించారు. గాని అందుకు భిన్నంగా మార్కు సువార్తలో 'సమస్త అన్యజనులకు' అని వ్రాయించారు, ఇదేమాటను ముందుగా ప్రవక్తయైన యెషియా ద్వారా దేవుడు పలికి నట్లు చూడగలం. అక్కడ 'సమస్త జనులకు' అని ఉంటుంది.

పైన గల దేవుని మాటల ప్రకారము మనము అన్యులను ప్రభువు లోకి నడిపించుటకు, వారు వచ్చి ప్రార్ధించుటకు అనుకూలముగా ఉండే కట్టడము అని అర్ధమవుతుంది. దీనికి మరింత వివరణ.

**కొందరు మానుకొనుచున్నట్టుగా 'సమాజముగా' కూడుట మానక ...... ★**

**'ప్రార్థనా స్థలమునకు' వెళ్ళుచుండగా.... ★**

ప్రార్థనామందిరమంటే అనేక స్థలాల్లో మనుష్యులచే కట్టబడుచున్న కట్టడాలని గ్రహించుట అవశ్యం. ప్రార్థనా స్థలాల అవుసరం ఎంతైనా ఉంది. వాటిని గురించి కొంత తెలుసు కున్నారని నమ్ముతున్నాను. దేవుడు తనకు మందిరం కట్టమని చెప్పలేదు. తన పిల్లలమైన మనకు ఇల్లు ఉన్నట్లే దేవునికి కూడా ఉండాలనే మనుష్యుల ఆలోచనకు దృశ్యరూప తార్కాణమే దేవునికి మందిర నిర్మాణం. దేవునికే మందిరం కట్టించుకోవాలనే ఆశ ఉంటే పరిశుద్ధ బైబిలు గ్రంథంలో ఈ మాట ఉండకపోవును.

**ఇశ్రాయేలీయులతో కూడా నేను సంచరించిన కాలమంతయు నా జనులను పోషించుడని నేను ఆజ్ఞాపించిన ఇశ్రాయేలీయుల గోత్రములలో ఎవరితోనైనను దేవదారుమయమైన 'మందిరమొకటి' మీరు నాకు కట్టింపకపోతిరే అని నేనెన్నడైనను అనియుంటినా ? ★**

దేవుడే నాతాను అనే ప్రవక్తద్వారా దావీదును ప్రశ్నిస్తున్నారు. గమనించి దేవుని చిత్తమెంటో గ్రహించండి. దేవుడు కరుణామయుడు, తనపిల్లలను (మనలను) ప్రేమించువాడు.

**నా నామమును అక్కడ సదాకాలము ఉంచు టకు నీవు కట్టించిన యీ మందిరమును పరిశు ద్ధపరిచియున్నాను. నా దృష్టియు నా మనస్సును ఎల్లప్పుడు అక్కడ ఉండును. ★**

దేవుడలా వాగ్ధానం చేసినను, నెరవేర్చినను తరువాత దినాల్లో దేవుని ఉద్దేశం ఏలాగు మారిందో చూడండి.

**అయితే మీరే గాని మీ కుమారులే గాని యేమాత్రమైనను నన్ను వెంబడించుట మాని నేనిచ్చిన ఆజ్ఞలను కట్టడలను అనుసరింపక యితరమైన దేవతలను కొలిచి పూజించిన యెడల నేను ఇశ్రాయేలీయులకు ఇచ్చిన ఈ దేశములో వారిని ఉండ నీయక వారిని నిర్మూలము చేసి, నా నామమునకు నేను పరిశుద్ధపరచిన యీ మందిరమును నా సముఖములో నుండి కొట్టివేసెదను. ★**

అందువల్ల దేవునికిష్టం లేకపోయినను దావీదు ఆయనకిష్టానుసారుడు గనుక దావీదు కోర్కెను మన్నించాడు కానీ దావీదుకు మందిరము కట్టుటకు అవకాశం ఇవ్వలేదు. సొలోమోనుకు ఆ అవకాశం దేవుడిచ్చినట్లు పరిశుద్ధ గ్రంథంలో చూస్తాం. నిజానికి దేవునికి మందిరం ఎవరు కట్టగలరు? ఎవరూ కట్టలేరు. దావీదు కోరిక ప్రకారం మందిరం కట్టిన తరువాత సొలోమోనుకు జ్ఞానోదయం కలిగింది. దేవుని యొక్క ఉన్నతత్వం అర్థం అయింది. తాను కట్టిన మందిరం దేవునికి నివాసస్థలం కాదని తెలుసుకున్నాడు. అందుకు నిదర్శనంగా అప్పుడు పలికిన సొలోమోను మాటలే మనకు కూడా జ్ఞానం తేవాలి.

**నిశ్చయముగా దేవుడు ఈ లోకమందు నివాసము చేయడు. ఆకాశమహాకాశములు సహితము నన్ను పట్టజాలవు. నేను కట్టించిన యీ మందిరము ఏలాగు పట్టును? ★**

ఈ రోజులలో కూడా అనేకులు దేవుని జ్ఞానం ఎరిగియున్నామని చెప్పుకుంటూ వారు కట్టిన కట్టడాలకు దేవాలయమని పేరు పెట్టుదురు. అలాచెప్పిన వారికి దేవుని శక్తి అర్ధం అవలేదని దేవుని జ్ఞానమైన బైబిలు చదివి గ్రహించిన వారు సుళువుగా గ్రహిస్తారు.

**ఆయనకు మందిరము కట్టించుటకు చాలినవాడెవడు? ఆయన సన్నిధిని ఆయనకు మందిరమును కట్టించుటకైనను నేనేమాత్రపువాడను? 'ధూపము వేయుటకే' నేను ఆయనకు మందిరమును కట్టదలచియున్నాను. ★**

దేవునికి మందిరం కట్టించిన సోలోమోనే పై విధంగా ధూపం వేయుటకు మాత్రమే మందిరం అని ఒప్పుకొన్నాడు. ఆ సంగతిని దేవుడు తన గ్రంథమందు వ్రాయించి మనకు సాక్ష్యంగా ఉంచారు. ఇంతకు దేవుడు ఎక్కడుంటారు?

**సర్వోన్నతుడు హస్తకృతాలయములలో నివసింపడు★**

అంటే చేతితో కట్టిన వాటిలో ఆయన నివాసము చేయరు. దాని భావం మనం చేతితో కట్టిన వాటిలో ఆయన నివాసముచేయరని గ్రహించాలి. మనం చేతితో కట్టుకున్న వాటిలో మనముంటాము. ఆయన కట్టుకున్న మందిరంలో ఆయన ఉంటారన్నది ఎరుగుటయే విజ్ఞుల లక్షణం. ఆ విధంగా మనమాలోచిస్తే ఆయన కట్టిన మందిరం ఎక్కడుందో తెల్సుకొనుటకు లేఖనాలు ధ్యానిద్దాం.

**మీరు దేవుని వ్యవసాయమును దేవుడు కట్టు గృహమునైయున్నారు. ★**

పై వాక్యాన్ని బట్టి మనమే దేవుని ఇల్లని గ్రమించాలి. మరియు దేవుని కోసం ఫలించే పంటగా మనముండాలి. మనమే ఆయనకు అట్టి ఇల్లయితే మనపై నమ్మకంగా మన ప్రభువైన యేసుక్రీస్తు ఉంటారు. ఇది మనకు ఆశీర్వాదం.

**క్రీస్తు కుమారుడైయుండి, ఆయన యింటి మీద నమ్మకముగా ఉన్నాడు; ధైర్యమును నిరీక్షణ వలని ఉత్సహమును తుదమట్టుకు స్థిరముగా చేపట్టిన యెడల మనమే ఆయన యిల్లు. ★**

కాబట్టి ప్రియురాలా! మానవ దేహమే 'ఆయనమందిరం' 'ఈ దేహమే దేవాలయం' మనందరం భూమిపై దేవున్ని ఎరుగని అనేకులకు దేవున్ని మనలో కన్పరిచి నడిచే దేవాలయాలమని గుర్తుంచుకోవాలి. తండ్రియైన దేవుడు ప్రభువైన యేసుక్రీస్తు మన నుండి కోరేది అదే.

**పరిశుద్ధాత్మున్ని 'పావురము' గా అనగా ఓ 'పక్షి' గా మార్చిన పూర్వతరం వారికి, దాన్నే 'గుడ్డి' గా అనుసరిస్తూ ఇప్పటికీ చెబుతూ, టివిల్లో చూపుతున్న వారిని ఏమనగలం? బైబిల్లో "నా సేవకుని కంటే 'గుడ్డివాడెవడు' అని దేవుడన్నట్లు" మనం అనగలం! ఇంకా ఏమనగలమో బ్రదర్ వైకెయార్ రాబోయే 'క్రైస్తవనాడు' పేపర్లలో వివరిస్తారు ఆ యా బోధకుల(?) ఫోటోలతో సహా! చదివి వీలున్నంత మందితో ఆ యా విషయాలు పంచుకోవాలని కోరుతున్నాం - వాక్యాసక్తిపరులు, తెలుగు రాష్ట్రాలు.**

## విశాఖ క్రైస్తవ సంఘానికో ప్రత్యేక విజ్ఞప్తి

**మన దేశ క్షేమాభివృద్ధి కొరకు ప్రతి ఆదివారం ఆరాధనల్లో మూడు ప్రత్యేకమైన ప్రార్థనా విన్నపములు గుర్తుచేసుకోగలరు**

**1) మన దేశమంతా దేవుని గూర్చిన జ్ఞానములోనికి రావాలని**

**2) ప్రభువు ఇచ్చిన ఆజ్ఞ - మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వ సృష్టికి సువార్త ప్రకటించబడాలని**

**3) భారతదేశ ఐకమత్యం కొరకు ప్రార్థన చేయండి** **- బిషప్ ఎం.ఎ.పాల్**

**'క్రైస్తవనాడు' (ఎ.పి.) ప్రధాన కార్యాలయం అడ్రస్సు మారింది. పాఠకులు గమనించగలరు!**

తండ్రియైన దేవుని ప్రేమ, మన ప్రభువైన యేసుక్రీస్తు కృప, పరిశుద్ధాత్ముని అన్యోన్య సహవాసంతో 'క్రైస్తవనాడు' ప్రారంభించబడినప్పటినుండి 10వ, సంవత్సరంలో ప్రవేశించిన ఇప్పటివరకు మనుష్యుల దయను కూడా పొందుతూనే ఉంది. ఇకపై కూడా అట్టి విధంగానే 'క్రైస్తవనాడు' ముమ్ముందుకు సాగేందుకు పాఠకులైన మీ ప్రార్థనా సహకారాలూ ఎంతో అవసరం. 'క్రైస్తవనాడు' ప్రారంభించబడిన క్రీ.శ. 2006వ, సంవత్సరం నుంచి ఇప్పటివరకు అద్దెకున్న 6 అడ్రస్సులనుంచి మీకు అందించబడింది. ఇప్పటినుంచి ఈ క్రింది ఇవ్వబడిన 7వ, అడ్రస్సునుంచి ఇకపై మీకందించబడుతుంది. ఇదికూడా అద్దెకున్నదే. పాఠకులు గమనించి ఎప్పటివలె సహకరించగలరని మరోసారి కోరుతున్నాం. అడ్రస్సు : 13-410/1/2, అంబేద్కర్ నగర్, ఆరిలోవ, విశాఖపట్నం - 530 040.

'క్రైస్తవనాడు' ప్రధాన కార్యాలయానికి పర్మనెంట్ అడ్రస్సు కొరకు పాఠకులు తమ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోవాలని కోరుతున్నాం. ప్రభువు చిత్తమైతే మనందరి ప్రార్థనా సహకారాలను బట్టి 'క్రైస్తవనాడు' పేపరుకు పర్మనెంట్ అడ్రస్సు అతి త్వరలోనే లభిస్తుందని ఆశిస్తున్నాం. ఆశపడే ప్రాణాన్ని తృప్తిపరచే దేవున్నే మనం కలిగున్నాం. అందుకు దేవునికి స్తోత్రం. - ఎడిటర్

# సర్వోన్నతమైన గౌరవం!

# సహోదరుడు (Brother) / సహోదరి (Sister)

సంచలనం! ఆర్టికల్ !

చదవండి! అనేకులతో పంచుకోండి!! మరింత విస్తరించేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోవాలని కోరుతున్నాం. - ఎడిటర్

అవును! ఇది నిజం!! కానీ అందుకు భిన్నంగా మనలో అత్యధికులు తమ పేర్లకు ముందర, వెనుక అనేక రకాల బిరుదులు, డిగ్రీలు తగిలించుకొంటూ అల్పసంతోషులుగా కన్పడుతుంటారు. అల్పసంతోషులు అనేందుకు కారణం ఉంది. వారి దృష్టిలోను, వారికా బిరుదులు, డిగ్రీలు ఇచ్చిన వారి దృష్టిలోను అవి గొప్పవే కావచ్చు. ఆ బిరుదులు గలవారినీ ఆశ్రయిస్తూ... వారిని పొగడుతూ... తమ బ్రతుకులు నిర్వీర్యంగా వెళ్లదీస్తున్న మరి కొందరికవి మరి గొప్పగా కన్పడొచ్చు. ఆ బిరుదాంకితులు కూడా లోకంలోనున్న మిగిలిన క్రైస్తవులకంటే ఆ బిరుదులవల్ల తామే గొప్పవారిమన్న భ్రమలో బ్రతకొచ్చు. అట్టి అతిశయం మిగిలిన వారినుండి తమను వేరుపరుస్తుందని అట్టి బిరుదాంకితులు ఎంత వేగంగా గుర్తించి సరిచేసుకొంటే అంతమంచిది. అసలు సేవా పరిచర్యలతో క్రీస్తును బోధించువారికి అట్టి బిరుదులు, డిగ్రీలు అవసరమా? క్రైస్తవుల వల్ల యేసు బోధలు విన్నవారు, క్రీస్తు ప్రేమను బట్టి మన ద్వారా సహాయ సహకారాలు పొందేవారికి ఈ బిరుదులు, డిగ్రీలు ఏం ఉపయోగపడతాయి? మీకు బిరుదులు, డిగ్రీలు ఉన్నవా? ఉంటేనే మీ బోధలు వింటాం, మీ సహాయ సహకారాలు మేము పొందుతాం అని వారంటారా? ఆలోచించాలి. పరిచర్య చేయువారికి బిరుదులు, డిగ్రీలు అక్కర్లేదు. బైబిలు చదివే పాటి చదువుంటే చాలు. దైవోద్దేశాలు గ్రహించేందుకు దైవాత్మను పొందే హృదయశుద్ధి ఉంటే చాలు. తాము గ్రహించిన యేసుక్రీస్తుని గురించిన వివరణలు ఇతరులకు తెలియజెప్పగలరు. తమకున్న దాంట్లోనే ఇతరులకు సహకరించే దైవికలక్షణం దినదినం దేవుని కృపవలన అభివృద్ధి పరచుకోగలరు. అందువల్ల నిజంగా యేసు చెప్పినట్లు సేవ చేయువారు లోకంలో గొప్పలకు పోరు. అట్టి అవసరం వారికుండదు. లోకంలో గల జీవపుడంబాన్ని తమ బ్రతుకుల్లో బిరుదులు, డిగ్రీల ద్వారా కనబర్చేవారు ఎట్టికోవకు చెందుతారో మీకు నేను ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. నేత్రాశ, శరీరాశ, జీవపుడంబం కూడదంటోంది బైబిలు. లేఖనాలను అతిక్రమణ చేసి బాగుపడిన దాఖలాలు ఎక్కడాలేవు, ఎవరికీ లేవు. అందుకే జీవపుడంబం వెలగబెట్టిన అట్టి వారెందరో రోజులు గడుస్తున్న కొలదీ సేవలో దిగజారిపోతున్నారు. తమ సాక్ష్యాలు, కుటుంబ సాక్ష్యాలు పోగొట్టుకుంటుంటారు. కొందరైతే తమకు భవిష్యత్తే లేకుండా చేసుకుంటున్నారు. ఇవన్నీ నేడు మన కళ్లెదుట జరుగుతూ సాక్ష్యంగా అనేకులకు కన్పిస్తున్న నిత్యసత్యాలు.


యూనివర్సిటీల్లో ఓ 'డాక్టరేట్' ఇవ్వాలంటే అందుకెన్నో ప్రమాణికాలుంటాయి. అది ఎంతో కష్టతరమైన సంగతి. అప్పటివరకు విశ్వవ్యాప్తంగా ఏ విశ్వవిద్యాలయాల్లోను అట్టి థియరీ ఎవరూ సమర్పించి ఉండరాదన్నది గమనార్హం. తాము సమర్పించిన పరిశోధనా సారాంశం నూతనమైనదై ఉండాలి. అలా ఎన్నో విధాల పరీక్షించిన తర్వాతే ఆ యా వ్యక్తులకు యూనివర్శిటీలు డాక్టరేట్లను ఇస్తాయి. మరికొందరికి గౌరవ డాక్టరేట్లూ ఇస్తుంటాయి. అందుకూ ఎన్నో ప్రామాణికాలుంటాయి. వారు సమాజానికి మేలు చేసేవారై ఉండాలి. అవి కళల ద్వారా నైనా, సామాజిక సేవల ద్వారానైనా లేక తమ కష్టార్జితంతో ఆపన్నులను ఆదుకొనుట ద్వారానైనా వారి సేవలు లోకస్థులచే గుర్తించబడాలి. ఇంకెన్నో ఇలాంటి సంగతులు ఆయా వ్యక్తుల జీవన విధానాల్లో చూచి వారికి గౌరవ డాక్టరేట్లు ఇస్తుంటాయి యూనివర్శిటీలు. ఇది లోకసంగతి. మనదైతే పరలోక సంగతి కదా! పరలోక సంగతులు ఈ లోకానికెప్పుడూ భిన్నమే కదా! ఇది మనకు బాగుగా తెల్సిన సంగతే. అయినా మనలో అనేకులు బిరుదులు, డిగ్రీల పిచ్చిలో కొట్టుమిట్టాడుతుంటారు. వీరిని చూచి అనేక విలువలే లేని బైబిలు కాలేజీలు వెలిసాయి. అందు అనేకం విదేశీయుల నుండి, స్వదేశీయుల నుండి డబ్బులు దండుకొనేందుకే ఏర్పడ్డాయన్నదీ మనలో అనేకులకు తెల్సిన సంగతే. అట్టి బైబిలు కాలేజీల అధిపతులే బిరుదులపిచ్చి ఉన్న వీరిని ఆశ్రయించి తెగపొగడుతూ తమ పబ్బం గడుపుకొంటుంటారు. ఎంతోకొంత వీలును బట్టి దండుకొంటూ వీరికి తమ కాలేజీల తరపున బిరుదులు డిగ్రీలు ఇచ్చేస్తుంటారు. అవెందుకూ పనికిరావు. బిరుదులు పొందినవారైనా కాలేజీ అధిపతికున్న అర్హతేంటి? వాని దగ్గర నా తలను వంచి ఆ బిరుదును నేనెందుకు తీసుకోవాలి? దాని వల్ల నాకు ఒరిగేదేంటి? అన్న ఆలోచన కనీసం చేయకుండుట కడుశోచనీయం. కొన్ని కాలేజీలైతే మూడొందలకు ఐదొందలకు కూడా రెవరెండ్లు, డాక్టరేట్లు ఇచ్చేస్తుంటారండి అని చెప్తుంటారు. ఇటువంటి చర్చలు రెండు తెలుగు రాష్ట్రాలంతటా వినగలం. సరే! మీరు చెప్పిందంతా నేడు జరుగుతున్నాదే... మేమూ అప్పుడప్పుడు వింటున్నాం, ఒక్కోసారి చూస్తుంటాం కూడా అయితే ఇంతకూ మీరేం చెప్పదలుచుకున్నారు? మనమెలా పిలుచుకోవాలి? అన్నదే అనేకుల్లా మీ ప్రశ్న అయితే ఇక చదవండి...

సహోదరుడు, సహోదరి అని మనం (క్రైస్తవులం) ఒకర్నొకరు పిలుచుకొనుటను బైబిలు సమర్థిస్తుంది. ఆ పిలుపు ఈ లోకానే కాదు గాని పరలోకంలో కూడా మనకు దేవుని పిల్లలంగా గుర్తింపునిస్తుంది. అందుకు కారణం... మన ప్రభువైన యేసుక్రీస్తు వారే. మనం బ్రదర్, సిస్టర్ అనిపించు కొనుటకు నామోషి పడక్కర్లేదు. అది సర్వోన్నతమైన పిలుపు. మనం సర్వోన్నతుని పిల్లలం. సర్వోన్నతుడైన యేసుక్రీస్తుకు తమ్ముళ్లం, చెల్లెల్లం. యేసు ద్వారా దేవుని కుటుంబీకులమైనాము. అందుకు 'దేవునికి స్తోత్రము'. ఇది కేవలం ఉచిత కృప. దేవుడు మనకిచ్చిన 'భాగ్యం'. అంతకు మించిన 'భాగ్యం' నాకైతే మరింకోటి లేదని తెల్సు. లోకంలో ఓ పెద్ద రాజకీయ నాయకుడో, అధికారో, డబ్బున్నవాడో తమకు దూరపు బంధువైతే వారిని బట్టి కొందరు వరుసలు కలుపుకొంటూ ఇతరులకు తెలియజేస్తూ అతిశయించుట చూస్తుంటాం. వారినిబట్టి అట్టి వారిని మిగిలిన వారెందరో ఘనపర్చుట కూడా చూడగలం. మనకైతే లోకస్థులకంటే సర్వోన్నతులైన తండ్రీ, కుమారులే ఉన్నారు. మనందరికి జ్యేష్టులే యేసని బైబిలు చెప్తున్న వచనం మనకెంతో ఆదరణ. తద్వారా ఆయనకు తమ్ముళ్లం, చెల్లెల్లమైనాము. ఇంతకు మించిన ఆధిక్యతే ముంటుందని మరోసారి మీకు గుర్తుచేస్తున్నా. 'మీరందరూ' సహోదరులని యేసు చెప్పారు. ఆయన మాటలు జీవం. ఆయనకు సహోదరులంగానే ఉందాం. లోకాన్ని ఆశ్రయించి రకరకాల బిరుదులతో 'మీరందరూ సహోదరులన్న' యేసు మాటను నిరర్థకం చేస్తూ సహోదరులనుండి మీరు వేరైపోకూడదనే నా కోరిక. మన్నిస్తారో లేదో మీకే విడిచిపెడుతున్నా. ఓ సహోదరునిగా చెప్పే బాధ్యతను నా కప్పగించి, నన్ను నమ్మకమైన వానిగా ఎంచిన దేవునికి, ఆయన వాక్యానికి నేనెప్పుడు విధేయుడనే. కాబట్టే ఇది వ్రాసాను. ఇందువల్లే పేరు వ్రాసినప్పుడు బిరుదులు, బైబిలు డిగ్రీలు వాడుట అవసరమా అంటుంటాను. అవి నన్నీ పరిచర్యకు నియమించలేదు. ఈ పరిచర్య దేవుని ఉచిత కృపమాత్రమేనన్నది నేను బాగుగా ఎరుగుదును. దేవుడు తన పరిచర్యలో 'ఘనంగా' 'బలంగా' 'తలగా' ఎట్టివారిని వాడుకుంటారోనన్నది లేఖనాల్లో చూడగలం. చదవండి... గ్రహించండి... ఆచరించండి. లోకంలో మనం క్రీస్తుకు ఘనసేవకులుగా కన్పిస్తూ పరలోక పౌరసత్వాన్ని స్థిరపరచుకుందాం.

**మీరు దయచేసి వినుడి నేను ఎవరియెడలను పక్షపాతినైయుండను. నేను ఎవరికిని ముఖస్తుతికై 'బిరుదులు' పెట్టను. ముఖస్తుతి చేయుట నా చేత కాదు. అట్లు చేసిన యెడల నన్ను సృజించిన వాడు నన్ను శీఘ్రముగా నిర్మూలము చేయును.** ★

పై దేవుని వాక్యము నన్నెల్లప్పుడు జాగ్రత్తపడేట్లు చేస్తుంది. బిరుదులిస్తూ పబ్బం గడుపుకొనే వాళ్లెందరో దిన దినం సేవలో దిగజార్తారనే భయం కలిగుండాలి. అట్టి వారిని దేవుడే నిర్మూలము చేస్తాడన్నదే పై వాక్యభావం. జాగ్రత్త పడండి! 'క్రైస్తవనాడు'లో ఎవరిగురించైనా వ్రాసేటప్పుడు వారి పేర్ల ముందర, వెనుక గల బిరుదులు, డిగ్రీలను వారు లేక వారి అనుచరులు చెప్పుటను బట్టే మేము వ్రాస్తాం. పాఠకులిది గమనించగలరు.

**బ్రదరన్నా, సిస్టరన్నా దానర్థం మనం క్రీస్తుకు సహోదరులమని. అందును బట్టి దేవుని స్తుతించాలి.మనల్ని ఆయన సహోదర సహోదరులని పిలుచుటకు ఏమాత్రం సిగ్గుపడలేదని వ్రాయబడిందని గమనించండి!**




❖ క్రీ.శ.1791లో ట్రిఫిక్‌ను నియంత్రించేందుకు చరిత్రలో తొలిసారిగా న్యూయార్క్‌లో 'వన్-వే' పద్ధతిని ప్రవేశ పెట్టారు. **17 డిసెంబర్**

❖ క్రీ.శ.2000లో 'జువెనైల్ జస్టిస్ యాక్ట్,2000' లోక్‌సభ ఆమోదం పొందింది. బాలల సంక్షేమం కోసం ఓ జాతీయస్థాయి కమిషన్ ఏర్పాటు చేస్తామని కేంద్రం ప్రకటించింది. **18 డిసెంబర్**

❖ క్రీ.శ.1932లో బ్రిటీష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్(బీబీసీ) రేడియో ఖండాంతర ప్రసారాలు ప్రారంభమయ్యాయి. **19 డిసెంబర్**

❖ క్రీ.శ.1898లో రెండుసార్లు నోబెల్ పురస్కారం పొందిన మేడం క్యూరీ, ఆమె భర్త పియెరీ కలిసి రేడియంను కనుగొన్నారు. **21 డిసెంబర్**

❖ క్రీ.శ.1913లో ప్రపంచంలోనే మొట్టమొదటిసారి ఓ క్రాస్‌వర్డ్ పజిల్ 'న్యూయార్క్ వరల్డ్' పత్రికలో ప్రచురితమైంది.

❖ క్రీ.శ. 1851లో భారతదేశంలో మొట్టమొదటి సరకు రవాణా రైలు రూర్కీలో పట్టాలకెక్కింది. **22 డిసెంబర్**

❖ క్రీ.శ.1921లో విశ్వకవి రవీంద్రనాథ టాగూర్ పశ్చిమబెంగాల్‌లోని శాంతినికేతన్‌లో విశ్వభారతి విశ్వవిద్యాలయాన్ని స్థాపించారు. 23 **23 డిసెంబర్**

❖ యేసుక్రీస్తు జన్మదినంగా భావించి ప్రపంచంలో అత్యధికులు ఈ రోజున క్రిస్‌మస్ పేరున పండుగ జరుపుకుంటారు. **25 డిసెంబర్**

❖ క్రీ.శ. 1612లో గెలీలియో గెలీలీ నెప్ట్యూన్ గ్రహాన్ని కనిపెట్టాడు. అప్పటికి ఆయన దాన్ని నక్షత్రంగానే ఊహించాడు తప్ప గ్రహం అనుకోలేదు. **28 డిసెంబర్**

❖ క్రీ.శ. 1906లో భారత్‌లో తమ ప్రయోజనాలు కాపాడుకోవడానికి జాతీయస్థాయిలో కాంగ్రెస్ లాంటి పార్టీ అవసరమని భావించిన ముస్లిం ప్రముఖులు ఢాకాలో సమావేశమై 'ముస్లింలీగ్' పార్టీని స్థాపించారు. **30 డిసెంబర్**

# కృతజ్ఞతా హృదయము



- డా.జాయ్ చెరియన్
'యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్',
రాం నగర్,
(హైద్రాబాద్)

విశ్వాసులు ప్రతి విషయములో దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించాలి. కృతజ్ఞతగల హృదయముతో, కృతజ్ఞతార్పణలతో దేవుని ఎదుర్కొనాలి. ఈలాగు చేయుట మన విషయములో దేవుని చిత్తమైయున్నది.

**"ప్రతి విషయమునందును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి. ఈలాగు చేయుట యేసుక్రీస్తునందు మీ విషయములో దేవుని చిత్తము".** - 1థెస్స. 5:16-18.

**"కృతజ్ఞతార్పణలు చెల్లించుచు ఆయన గుమ్మములలో ప్రవేశించుడి. కీర్తనలు పాడుచు ఆయన ఆవరణములో ప్రవేశించుడి ఆయనను స్తుతించుడి ఆయన నామమును ఘనపరచుడి"** - కీర్తన 100:4

కేవలం పెదవులతో దేవుని స్తుతిస్తే సరిపోదు. దైవకార్యములు నిరాటంకంగా జరగాలంటే కృతజ్ఞతార్పణలు కూడా చెల్లించాలి. పాత నిబంధన కాలంలో ధర్మశాస్త్ర ప్రకారము రిక్తహస్తములతో దేవుని సన్నిధికి రాకూడదు. దేవుని సన్నిధికి వచ్చినప్పుడు దశమభాగముము, కృతజ్ఞతార్పణలు తీసుకొని రావాలనే కట్టడ ఉంది. నీవు దేవునికిచ్చి దీవెనలు పొందాలి. ఇవ్వకుంటే ఏమీ పొందలేవు. దేవునికి దశమభాగమిచ్చే వారిని ఆకాశపు వాకిండ్లు విప్పి పట్టజాలనంతగా దీవిస్తాడు. కృతజ్ఞతగల హృదయమును బట్టి దేవుడు ఆనందిస్తాడు.

**"కాబట్టి ఆయన ద్వారా మనము దేవునికి ఎల్లప్పుడు స్తుతియాగము చేయుదుము. అనగా ఆయన నామమును ఒప్పుకొనుచు, జిహ్వాఫలము అర్పించుదుము"**
- హెబ్రీ 13:15

జిహ్వాఫలము అర్పించడమంటే నీ నోటితో ఎల్లప్పుడు దేవుని స్తుతించడం. హృదయము కృతజ్ఞతతో నింపబడినప్పుడు నోటినుండి స్తుతివస్తుంది. ఇశ్రాయేలీయులు చేయు స్తోత్రములు మీద దేవుడు ఆసీనుడైయుంటాడు. నీవు దేవుని స్తుతించినప్పుడు దేవుడు నీ స్తుతుల మధ్యకు దిగివస్తాడు.

**"నేనెల్లప్పుడు యెహోవాను సన్నుతించెదను. నిత్యము ఆయన కీర్ది నా నోటనుండును."** -కీర్తన 34:1

స్తుతియాగము అర్పించే వారు దేవుని మహిమ పరుస్తున్నారు.

**"స్తుతియాగం అర్పించువాడు నన్ను మహిమపరచుచున్నాడు. నేను వానికి దేవుని రక్షణ కనపరచునట్లు వాడు మార్గము సిద్ధపరచుకొనెను."**
- కీర్తన 50:23

ఈ లోకములో నాలుగు రకాలైన మనుష్యులుంటారు. మొదటి తెగకు చెందినవారు ఎప్పుడూ దేవుని స్తుతిచరు. తృప్తిలేకుండా ప్రతిదానికి సణుగుతుంటారు. సణిగితే సంహారకుడు వస్తాడు. ఇశ్రాయేలు ప్రజలు దేవుని స్తుతించకుండా సణిగినందుకు సంహారమాయ్యరు. కాబట్టి విశ్వాసి సణగకూడదు. రెండవ తెగకు చెందినవారు దేవుని స్తుతించరు, సణగరు. మూడవ తెగకు చెందిన వారు మంచి జరిగినప్పుడు దేవుని స్తుతిస్తారు; శ్రమలో సమస్యలు రాగానే దేవుని నిందిస్తారు. నాల్గవ తెగకు చెందిన వారు మంచి జరిగినా, చెడు జరిగినా, వ్యాపారంలో లాభము వచ్చినా, నష్టముకలిగినా, ఆరోగ్యమైనా, అనారోగ్యమైన; మేలైనా, కీడైనా ప్రతి విషయములో ఎల్లప్పుడు దేవుని స్తుతిస్తారు. వారు దేవునియందు ఆచంచలమైన విశ్వాసము కలిగియుంటారు. దేవుని సెలవు లేకుండా ఏదీ సంభవించదని ఏది జరిగినను అది మేలు కొరకే అని నమ్ముతారు.

**"దేవుని ప్రేమించువారికి, అనగా సంకల్పము చొప్పున పిలువబడినవారికి మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము."**
- రోమా 8:28

విశ్వాసులు నాల్గవ తెగకు చెందినవారివలె ఉండాలి. ఎల్లప్పుడు, ప్రతి విషయములో దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించాలి. దేవుని ప్రమించేవారికి సమస్తమును మేలుకొరకే జరుగుతుందని విశ్వసించాలి.

దేవుని స్తుతిం చడము, ఆయన నామమును గొప్ప చేయడము చాలా ఉన్నతమైనది. నేను ఒక గ్లాసు నీళ్లు నా చేతికి వచ్చినప్పుడు కూడా దేవుని స్తుతించి ప్రార్థన చేస్తాను. ప్రతి విషయములో దేవుని స్తుతించడం అలవాటుగా చేసికొన్నాను. దేవుని సెలవు లేకుండా ఆహారము తిని తృప్తిపొందగలవారెవరు? నీ కష్టార్జితము అనుభవించాలన్నా నెమ్మదిగా సమాధానముగా జీవించాలన్నా దేవుని కృపకావాలి. నీ రాకపోకలయందు నిన్ను కాపాడాలన్నా, నెలంతా కష్టపడిపనిచేయాలన్నా దేవుని కృపకావాలి. అందుకే దేవుని స్తుతించాలి. మనము అతిశయించడానికి ఏ కారణము లేదు. దేఅనది బట్టి అతిశయించి దేవునినే స్తుతించాలి.

**"నేనెల్లప్పుడు యెహోవాను సన్నుతించెదను. నిత్యము ఆయన కీర్తి నా నోటనుండును. యెహోవాను బట్టి నేను అతిశయించుచున్నాను. దీనులు దానిని విని సంతోషించుదురు. నాతో కూడి యెహోవాను ఘనపరచుడి మనము ఏకముగా కూడి ఆయన నామమును గొప్పచేయుదుము."** -కీర్తన 34:1-3

కొందరు ఉన్న దానిని బట్టి దేవుని స్తుతించరు గాని లేని దాని కొరకు సణుగుతుంటారు. రెండు కాళ్లు దేవుడిచ్చాడని స్తుతించకుండా నాకు మంచి షూస్‌లేవు అంటూ సణుగుతారు. ఎంతో మంది అంగహీనులుగా ఆవయవ లోపములతో బాధపడుతున్నారు. దేవుడు నీకిచ్చిన అవయవములను బట్టి, ఆరోగ్యమును బట్టి ఏనాడైనా దేవుని స్తుతించావా?

దేవుడు నికిచ్చిన ఆరోగ్యం కొరకు చక్కని శరీర అవయవముల కొరకు దేవుని స్తుతించాలి. దేవుడనుగ్రహించిన అన్నపానముల కొరకు వస్త్రముల కొరకు, ఉద్యోగం కొరకు దేవుని స్తుతించాలి. కొందరు ఆహారము ముందుకు వచ్చినప్పుడు స్తుతించి, ప్రార్థించకుండా సణుగుతారు. ఆహారమును విసిరి కొడతారు. అలాంటి కుటుంబము మీదకు దేవుని శిక్షవస్తుంది. ప్రతి దినము నీవు జీవిస్తున్నావు. చలిస్తున్నావు అంటే అది దేవుని కృపయే అని దేవుని స్తుతించాలి. దేవుని కృపలేకుంటే నశించిపోతావు.

నీకు ఎలాంటి భారమున్నా అది ప్రార్థనలో ప్రభువు తెలియజేయాలి. దేవుని స్తుతించాలి.. అప్పుడు ఆయనే నీ భారము భరిస్తాడు. కుటుంబంలో ఏ సమస్య అయినా పిల్లల విషయమైనా, ఆర్థిక సమస్యలైనా, రోగభారమైనా, అప్పులుబాధ అయినా సణిగి గొణగకుండా ప్రతి సమస్య దేవుని పాదములయొద్ద పెట్టి పార్థించాలి. అప్పుడు దేవుడే నిన్ను ఆదుకొంటాడు.

**"ప్రభువు స్తుతినొందునుగాక. అనుదినము ఆయన మా భారము భరించుచున్నాడు. దేవుడే మాకు రక్షణకర్తయై యున్నాడు."** -కీర్తన68:19

**"నీ భారము యెహోవా మీద మోపుము అయనే నిన్ను ఆదుకొనును."** -కీర్తన 55:22

దేవుడనుగ్రహించే ప్రతి ఆశీర్వాదము కొరకు దేవుని స్తుతించాలి. ఆత్మీయ ఆశీర్వాదాలైనా, ఇహలోకరీతిగా ఉన్న ఆశీర్వాదములైనా ప్రతి విషయమందు దేవుని స్తుతించాలి. దేవుడు నీకిచ్చిన కాపరి కొరకు, సంఘము కొరకు దేవుని స్తుతించాలి. వాక్యమిచ్చి నిన్ను పోషిస్తున్న కాపరి కొరకు, సహవాసము కొరకు, వాక్యము కొరకు పరిశుద్ధాత్మ కొరకు రక్షణ కొరకు ఎల్లప్పుడు దేవుని స్తుతించాలి.

**"దేనిని గూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనముచేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి. అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని అసమాధానము యేసుక్రీస్తు వలన మీ హృదయములకును తలంపులకును కావలియుండును."**
- ఫిలిప్పీ 4:6,7

విశ్వాసులు ఏ విషయమును గూర్చి చింతించకుండ ప్రతి విషయములో దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తూ ప్రార్థన విజ్ఞాపనలు తెలియజేసినప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము మీ హృదయమునకు తలంపులకు కావలియుండి రక్షిస్తుంది.

దేవుడు నీకిచ్చిన ఆరోగ్యము కొరకు ఆయుష్షు కొరకు దేవుని స్తుతించాలి. మనిషి జీవితము నీటి బుడగవంటిది. అది అడవి పువ్వు పూయునట్లు పూస్తుంది. దాని మీద గాలి వీచినప్పుడు అది కనబడకుండ పోతుంది. అనుక్షణం దేవుడు నిన్ను కాపాడుతున్నందుకు దేవుని స్తుతించాలి. ఎంతమంది అవయువ లోపములతోపుడుతున్నారు; పుట్టుగ్రుడ్డివారిగా, చెవిటి వారిగా, కుంటివారిగా, మూగవారిగాపుడుతున్నారు. ఎంతోమంది ప్రమాదములలో ఆవయువములు కోల్పోతున్నారు. ఏ అపాయము, కీడు రాకుండా దేవుడు నిన్ను కాపాడుతున్నందుకు, దేవుడు నీకిచ్చిన చూపు కొరకు, వినికిడి కొరకు, వాక్ శక్తి కొరకు, నడక కొరకు దేవుని స్తుతించాలి. కీర్తనాకారుడు నీవు నన్ను కలుగజేసిన విధము చూసినప్పుడు భయము, ఆశ్చర్యము కలుగుతుంది. అందును బట్టి నేను నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నాను అంటున్నాడు.

**"నీవు నన్ను కలుగజేసిన విధము చూడగా భయమును ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి. అందును బట్టి నేను నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను".**
- కీర్తన 139:14

దేవుడు మనలను నిర్మించిన రీతిని బట్టి దేవుని స్తుతించబద్దులమై యున్నాము. స్తుతిచేయుట యథార్థవంతులకు శోభస్కరము. నేను ఏమైయున్నానో అది దేవుని కృపయే అని పౌలు భక్తుడు దేవుని స్తుతిస్తున్నాడు.

**"అయినను నేనేమైయున్నానో అది దేవుని కృపవలననే అయియున్నాను. మరియు నాకు అనుగ్రహింపబడిన ఆయన కృప నిష్ఫలము కాలేదు గాని వారందరికంటె నేనెక్కువగా ప్రయాసపడితిని. ప్రయాసపడినది నేను కాను. నాకు తోడైయున్న దేవుని కృపయే."** - 1కొరింథీ 15:10

కొందరు తమ స్వనీతిని బట్టి, మేము ఇతరులవలె లేనందుకు నిన్ను స్తుతిస్తున్నామంటారు. అట్టి స్వనీతిపరులు దేవుని స్తుతించినా దేవుడు అంగీకరించడు. తమకు తామే నీతిమంతులమని పరిశుద్ధులమని, దశమ భాగములు ఇస్తున్నామని, పాపులవలె లేనందుకు దేవా, నీకు కృతజ్ఞతలు చెల్లిస్తున్నామనే స్వాతిశయముతో డంబముగా మాట్లడేవారి యొక్క స్తుతులు దేవుడు అంగీకరించడు.

కొన్నిసార్లు నీ జీవితములో ఇరుకులు ఇబ్బందులు, నింద, అవమానము, మనుష్యుల తిరస్కారములాంటి చేదు అనుభవములు ఎదుర్కొనవలసి వస్తుంది. ఇలాంటి మారా అనుభవము గుండా వెళ్లినప్పుడు కూడా విశ్వాసి దేవుని స్తుతించాలి. యోబు భక్తుడు సమస్తము కోల్పోయినప్పుడు - యెహోవా ఇచ్చెను, యెహోవా తీసికొనెను. యెహోవా నామమునకు స్తుతికలుగునుగాక అంటూ దేవుని స్తుతించాడు.

**"నేను నా తల్లిగర్భములో నుండి దిగంబరినై వచ్చితిని. దిగంబరినై అక్కడికి తిరిగి వెళ్లదను; యెహోవా ఇచ్చెను, యెహోవా తీసికొని పోయెను, యెహోవా నామమునకు స్తుతికలుగునుగాక"** -యోబు 1:21

యోబుకున్న పదిమంది పిల్లలు ఒక్కరోజులో చనిపోయారు. ఆయనకు కలిగియున్న యావదాస్థిని, పశువులను నష్టపోయాడు. ఇలాంటి ప్రతికూల పరిస్థితులలో కూడా దేవుడు అన్యాయము చేసెనని అనలేదు. దేవునిస్తుతించాడు. యోబు సమస్తము కోల్పోయాడు. కేవలము భార్యమాత్రమే మిగిలి ఉంది. యోబు కలిగియున్నట్లు ఆమెలో కృతజ్ఞతా బుద్దిలేదు. అన్నీ నష్టపోయావు; దేవుని దూషించి మరణమైపోమ్మని తిడుతుంది. తెలివిలేని మూర్ఖురాలు మాట్లాడినట్లు మాటలాడుతుంది.

**"అతని భార్య వచ్చి - నీవు ఇంకను యథార్థతను వదలకయుందువా? దేవుని దూషించి మరణము కమ్మనెను. అందుకతడు - మూర్ఖురాలు మాట్లాడినట్లు నీవు మాటలాడుచున్నావు; మనము దేవుని వలన మేలు అనుభవించుదుమా, కీడును మనము అనుభవింప తగదా అనెను."** - యోబు 2:9-10

ఇద్దరి మనోభావములతో ఎంతో వ్యత్యాసము ఉంది. యోబు భార్య దేవుని దూషించి చనిపోమంటుంది. భర్త చనిపోతే తన పరిస్థితి ఏమిటి? అనే తెలివిలేదు. విశ్వాసుల నోటినుండి మూర్ఖపు మాటలు రాకూడదు. జీవమరణములు దేవుని వశములో ఉన్నాయి. నీ పరిస్థితులు ఎంత క్లిష్టముగా ఉన్ననూ, నీవు ఎన్ని బాధలు అనుభవించిననూ ఇతరుల కీడు, చావు కోరవద్దు. అది దేవునికయిష్టమైనది. భర్త సజీవముగా ఉన్నందుకు దేవుని స్తుతించాలి.

**"దేవునికి స్తుతియాగము చేయుము మహోన్నతునికి నీ మ్రొక్కుబడులు చెల్లించుము. ఆపత్కారమున నీవు నన్నుగూర్చి మొఱ్ఱపెట్టుము. నేను నిన్ను విడిపించెదను నీవు నన్ను మహిమపరచెదవు".** - కీర్తన 50:14,15

దేవునికి స్తుతియాగము మ్రొక్కుబడులు చెల్లించినప్పుడు, ఆపత్కాలములో నీవు మొఱ్ఱపెడితే దేవుడు నీ మొఱ్ఱ ఆలకించి నిన్ను అపదలనుండి విడిపిస్తాడు. వెంటనే కృతజ్ఞతగల హృదయముతో దేవుని స్తుతించి ఆయన మహిమ పరచాలి. దేవుడు చేసిన ఉపకారములలో దేనిని మరువకూడదు.

**"నా ప్రాణమా. యెహోవాను సన్నుతించుము. నా అంతరంగమునున్న సమస్తమా, ఆయన పరిశుద్ద నామమును సన్నుతించుము. నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము నా ప్రాణమా యెహోవాను సన్నుతించుము ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము."** - కీర్తన 103:1,2

దావీదు భక్తుడు దేవుని స్తుతించడానికి గల అనేకకారణములు ఈ కీర్తనలో వివరించాడు.

**"ఆయన నీ దోషములన్నిటిని క్షమించువాడు నీ సంకటములన్నిటిని కుదుర్చువాడు. సమాధిలోనుండి నీ ప్రాణమును విమోచించుచున్నాడు. కరుణాకటాక్షములను నీకు కిరీటముగా ఉంచుచున్నాడు. పక్షిరాజు యౌవనమువలె నీ యౌవనము క్రొత్తదగుచుండునట్లు మేలుతో నీ హృదయమును తృప్తిపరచుచున్నాడు. యెహోవా నీతిక్రియలను జరిగించుచు బాధింపబడువారికందరికి న్యాయము తీర్చును."**
- కీర్తన 103:3-6

ప్రార్థనలు అందరూ చేస్తారుగాని స్తుతించేవారు చాలా తక్కువగా ఉంటారు. దేవుడు చేసిన మేలులు మరచిపోతే దేవుని స్తుతించలేవు. అందుకే ప్రతి క్షణము దేవుడు చేసిన ఉపకారములను జ్ఞాపకము చేసికొంటూ దేవుని స్తుతించాలి. దేవుడు చేసిన అశ్చర్యకార్యములను గూర్చి సంభాషణ చెయ్యాలి. జనులలో ఆయన కార్యములు తెలియజేయాలి.

**"యెహోవాకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి ఆయన నామమును ప్రకటన చేయుడి. జనములలో ఆయన కార్యములను తెలియచేయుడి. ఆయనను గూర్చిపాడుడి. ఆయనను కీర్తించుడి. ఆయన ఆశ్చర్యకార్యములన్నిటిని గూర్చి సంభాషణ చేయుడి."** - కీర్తన 105:1,2

**"కావున మీరు ప్రభువైన క్రీస్తుయేసును అంగీకరించిన విధముగా ఆయనయందు వేరుపారినవారై, యింటివలె కట్టబడుచు, మీరు నేర్చుకొనిన ప్రకారముగా విశ్వాసమందు స్థిరపడుచు, కృతజ్ఞతాస్తుతులు చెల్లించుటయందు విస్తరించుచు, ఆయనయందుండి నడుచుకొనుడి."** - కొలస్సీ 2:6,7

కృతజ్ఞతాస్తుతులు చెల్లించుటయందు విస్తరించాలని పౌలు భక్తుడు అంటున్నాడు. వ్యాము ధ్యానిస్తున్న నీవు దేవుడు నీ జీవితములో చేసిన మేలులన్నీ అనుభవిస్తున్నావు గాని కృతజ్ఞతగల హృదయంతో దేవుని స్తుతిస్తున్నావా? కృతజ్ఞతార్పణలు అర్పించి దేవుని ఘనపరుస్తున్నావా? నిన్ను నీవు స్వపరీక్ష చేసికోవాలి. దేవునికి ఎల్లప్పుడు స్తుతియాగము అర్పించాలి. నీ స్తుతుల ద్వారా దేవుని సన్నిధిని నీ కుటుంబములోనికి దింపుకోవాలి. ప్రతి విషయముఅలో కృతజ్ఞతాస్తుతులు చెల్లిండము మన విషయములో దేవుని చిత్తమైయున్నది కాబట్టి ఎల్లప్పుడు దేవుని స్తుతించడం నేర్చుకోవాలి. స్తుతించడం ఒక అలవాటుగా చేసికోవాలి.

## టూకీగా.. జరిగిన కార్యక్రమాలు


# ఆరాధన టివి 6వ, వార్షికోత్సవం!

**విశాఖపట్నం :** 6వ, వార్షికోత్సవాన్ని ఆరాధన టివి విశాఖలో జరుపుకుంది. ఆ సందర్భంగా ఉత్తరాంధ్రలోగల క్రైస్తవుల్లో కొందర్ని సన్మానించింది. విశాఖ పోర్ట్ కళావాహిని స్టేడియం అందుకు వేదికైంది. దీని వల్ల ఉత్తరాధ్రలో



బ్రదర్ ఆశీర్వాద్ లూక్



శ్రీమతి విజయ చిత్రాంజన్



'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్

పేరెన్నికగన్న మరికొందరు తమను పట్టించుకోలేనందుకు బాధపడ్డారని తెలుస్తోంది. సన్మానాల చివర్లో అనూహ్యంగా అక్కడున్న వారిలో కొందర్ని పిలచి సన్మానించుట ఆశ్చర్యం కలిగించిందన్న చర్చలు విశ్వాసుల్లో జరిగాయి. అప్పటికప్పుడు సన్మానానికి వారిని పిలుచుట కొత్త సాంప్రదాయమా? అన్న దానిపైనే ఎక్కువగా మాట్లాడుకున్నారు. రాబోవు రోజుల్లో ఇలాంటివి మరెన్ని చర్చలకు, మరెట్టి పరిణామాలకు దారితీస్తాయో అన్న సందిగ్ధంలో విశ్వాసులున్నారు.


## పాస్టర్స్ డే

విశాఖలో బిషప్ ఎం.ఎ.పాల్ ఆధ్వర్యంలో పాస్టర్స్ డే జరిగింది. క్రైస్ట్ చర్చ్ అందుకు వేదికైంది. పాస్టర్లు ఎలా బలంగా ఉండి సేవ చేయాలో అన్న దానిపైనే ప్రసంగం సాగింది. అందుకు సంబంధించిన సంగతులను బ్రదర్ సామ్యూల్ మరియు బిషప్ ఎం.ఎ.పాల్ లు బైబిలును బట్టి బోధించారు. తదనంతరం అందరికీ భోజనాలు ఏర్పాటు చేసారు.



బిషప్ ఎం.ఎ.పాల్


బ్రదర్ సామ్యూల్

# ఎడిటర్స్ గెట్ టు గెదర్


రెవ.డానియేల్ పాల్


శివాజి రాజు


బ్రదర్ విద్యాసాగర్

**మండపేట :** స్థానిక 'జీసస్ క్రైస్ట్ గ్లోరి కేంపస్' సంఘ కాపరి రెవ.డానియేల్‌పాల్ ఆధ్వర్యంలో క్రిస్టియన్ ఎడిటర్స్ కూడుకున్నారు. 'మెస్సియా వాయిస్' ఎడిటర్ ఇశ్రాయేల్‌రాజు కన్వీనర్‌గా ఈ కూడిక జరిగింది. ఈ కూడికలో ఎడిటర్స్ అసోసియేషన్‌కు ఎన్నిక నిర్వహించేందుకు అడ్‌హాక్ కమిటీని ఎన్నుకున్నారు. దానికి గౌరవాధ్యక్షులుగా రెవ.డానియేల్‌పాల్, అధ్యక్షులుగా శివాజిరాజు (విజయవాడ), ఉపాధ్యక్షులుగా బ్రదర్ వై.కనకరాజు (విశాఖ), సెక్రటరీగా జి.కృష్ణ ఉరఫ్ విద్యాసాగర్ (రాజమండ్రి)లు కాగా, ఇశ్రాయేలురాజు కన్వీనర్‌గా ఎన్నుకున్నారు. అయితే, ఈ కార్యక్రమంలో తనను ఉపాధ్యక్షులుగా ఎన్నుకునే పది నిమిషాలకు ముందు కూడా తెలియజేయనందుకు బ్రదర్ వై.కనకరాజు కన్వీనర్ ఇశ్రాయేల్‌రాజును ప్రశ్నించారు. అందుక్కారణం – బ్రదర్ వై.కనకరాజు ఇటువంటి పదవులను ఆశించేవారు కారన్నది ఇశ్రాయేలురాజు కి బాగా తెలిసిన సంగతే ఈ విషయాన్నే నాటి కార్యక్రమంలో పాల్గొన్న డా.మోహన్‌కుమార్ (మాజీ సెక్రటరి) కూడా ఇశ్రాయేలురాజు కు గుర్తుచేస్తూ ప్రశ్నించినట్లు తెలిసింది. దానికాయన సమాధానం వేరేవిధంగా ఉంది. ఇకపైనైనా ఇలాంటి అవకతవకలకు తావియ్యకుండా ఓ క్రమంలో జరగాలను కోరుతున్నారు బ్రదర్ వై.కనకరాజు. మంచి ఆతిధ్యాన్నిచ్చి, అందర్నీ సన్మానించిన రెవ.డానియేల్ పాల్‌ను అందరూ అభినందించారు.

**రాజమండ్రి మరియు విశాఖపట్నాల్లో పోటాపోటీగా జరిగిన AICC మీటింగుల వివరాలు వచ్చే పేపర్లో!**

## విజయనగరం

# కృతజ్ఞతార్పణల పండుగ మరియు మెస్సియా మార్చ్

**విజయనగరం :** సిమ్స్ ప్లాటినం చర్చ్ ఆధ్వర్యంలో కృతజ్ఞతార్పణల పండుగను జరిపారు. అందుకు నూతనంగా నిర్మాణం గావించబడుతోన్న చర్చి వేదికైంది. ఈ కార్యక్రమంతో ఓ రకంగా నూతన మందిరం ప్రారంభించబడినట్లే! మిగతా నిర్మాణం కూడా శరవేగంగా జరుగుతోంది. అందుక్కారణం – సంఘ పెద్దలు, సెక్రటరీ 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్, సంఘకాపరి రెవ.ఎం.జోసఫ్ ప్రకాశ్, మరియు విశ్వాసుల సహకారం మరియు ప్రార్ధనలే!




అతి త్వరలో ప్రారంభానికి నోచుకోబోతున్న సిమ్స్ సంఘ నిర్మాణం

### మెస్సియా మార్చ్

'మెస్సియా మార్చ్' విజయనగర వాసులకు అలవాటైనా, మిగతా జిల్లాల వారికి ఇదో వినూత్న కార్యక్రమంగానే కన్పిస్తుంది. ఈ కార్యక్రమం చర్చ్ దగ్గర సాయంత్రంపూట ప్రారంభమై విజయనగరంలో ప్రముఖ మార్గాలగుండా ప్రయాణిస్తూ, కేకులను పంచుతూ తుదకు సంఘం వద్దకే చేరుతుంది. కార్యక్రమంలో ప్రతి సెంటర్‌నందు ఆగి సంఘకాపరి వాక్యం చెబుతారు. ఒంటెలు, గాడిదలు, లైట్లు తదితర అలంకరణలతోబాటు వాహనాలు బారులుతీరి సాగుతాయి. పెద్దలనుంచి బాలల వరకు వారు వేసిన వేషధారణ యేసు జనించినప్పటి సంగతులను ప్రజలకు తెలుపుతాయి. తద్వారా యేసుక్రీస్తుని పట్టణస్తులకు ప్రకటిస్తుంటారు సిమ్స్ సంఘం వారు. ఇది ప్రతియేటా వారు జరుపుతారు. తదనంతరం అందరికీ భోజన సదుపాయాలను చేస్తారా సంఘస్తులు. ఇన్ని రకాల కార్యక్రమాలు జరిపేందుకు కారణం కేవలం 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్, శ్రీమతి ఆశాజాన్ దంపతుల కృషే అంటారు సంఘస్తులు ఎంతో ప్రేమతో. సంఘ పెద్దలూ అందుకు ఎంతో సహకారులుగా ఉంటారు. సంఘ ట్రెజరర్ రెవ.ఎం.ఎ.నాయుడు దంపతులు సంఘానికెంతో సేవలు అందిస్తుంటారు.


రెవ.ఎం.జోసఫ్ ప్రకాశ్


కేక్ లు పంచుతున్న 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్









Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 410 / 1 / 2, Ambedkar Nagar, Arilova, Old dairy farm (Po), Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.